తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
01 జూలై 2026
పేజీలు : 8

# సుల్తానాబాద్ మున్సిపల్ ను మరింత అభివృద్ధి చేస్తా

- ❍ సుల్తానాబాద్ అంటే ఎంతో మమకారం
- ❍ తెలంగాణ రాష్ట్ర విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు
- ❍ మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**సుల్తానాబాద్,జూన్ 30(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణానికి తనకు ఉన్నటువంటి సంబంధం చాలా గొప్పదని, చిన్ననాటి నుండే ఇక్కడే విద్యాభ్యాసం చేసి, ఇక్కడే స్నేహితుల మధ్య తిరిగానని అందుకే తనకు సుల్తానాబాద్ అంటే మమకారమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఇప్పటికే సుల్తానా బాదును రూపాయలతో సుందరంగా తీర్చిదిద్దానని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేసి తీరుతానని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు నిబద్ధతతో పనిచేయాలని,ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం నిష్పక్ష పాతంగా పారదర్శకంగా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలని సూచించారు.వార్డుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.వర్షకాలం నేపథ్యంలో ప్రజలు వివిధ రోగాల బారిన పడకుండా తగు సూచనలు జాగ్రత్తలు చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ను ఆదేశించారు. జరగనున్న అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభించి నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మున్సిపల్ అభివృద్ధికి తగు ప్రణాళికలు చేస్తామని, పలు వార్డులలో కరెంటు పోల్స్ పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు క్షేత్రస్థాయిలో త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. పారిశుద్ధ్యపనులు, త్రాగు నీటి సరఫరా, వీధి దీపాలు తదితర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అభివృద్ధిలో ఏమాత్రం రాజీ పడేది లేదని, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, భాకం సాయికిరణ్,చింతల రాజు,సిద్ధ తిరుపతి, తొర్రి కొండ ప్రభాకర్, గరి గే శోభారాణి శ్రీనివాస్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, కందునూరి సమత కుమార్, గా దాసు మంజుల రవీందర్, కల్వల శంకరమ్మ ఓదెలు, అమీరిశెట్టి శ్రావణి రాకేష్, తో పాటు మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావును ముందుగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.

# మీ సేవ కేంద్రంల్లో అదనపు వసూళ్లు

**శంకరపట్నం, జూన్ 30 జనం సాక్షి**

మండల కేంద్రంలోని మీ సేవ కేంద్రంలో సేవల పేరుతో అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారంటూ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కొన్ని దరఖాస్తులకు నిర్ణయించిన ఫీజు రూ. 80 మాత్రమే ఉన్నప్పటికీ, కేంద్ర నిర్వాహకులు రూ. 100 వసూలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు.

వినియోగదారులు రసీదు కోరితే "కాగిత రహిత సమాజం" పేపర్ లెస్ సొసైటీ విధానంలో భాగంగా ముద్రిత రసీదులు ఇవ్వడం లేదని, కేవలం ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ నంబర్ మాత్రమే అందిస్తున్నారని ఆరోపించారు. అనంతరం మొబైల్‌కు వచ్చే సందేశంలో మాత్రం ప్రభుత్వానికి చెల్లించిన మొత్తం రూ. 80 మాత్రమే కనిపిస్తోందని, మిగిలిన రూ. 20 ఏ ఖాతాలోకి వెళ్తుందో స్పష్టత లేదని ప్రశ్నిస్తున్నారు.

అదనంగా వసూలు చేస్తున్న రూ. 20ను డాక్యుమెంట్ స్కానింగ్ చార్జీగా చెబుతున్నప్పటికీ, దానికి సంబంధించి ఎలాంటి అధికారిక రసీదు ఇవ్వడం లేదని వినియోగదారులు అంటున్నారు. గతంలో స్కానింగ్, డాక్యుమెంట్ ప్రాసెసింగ్ వంటి ఖర్చులు అప్లికేషన్ ఫీజులోనే ఉండేవని, ఇప్పుడు ప్రత్యేకంగా వసూలు చేయడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు.

దరఖాస్తుదారులు తమ సొంతంగా అప్లికేషన్ ఫారాలు కొనుగోలు చేసి, అవసరమైన జిరాక్స్ ప్రతులతో వచ్చినప్పటికీ రూ. 100 చెల్లించాల్సిందేనని కేంద్ర సిబ్బంది చెబుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కొన్నిసార్లు "ఏం చేసుకుంటావో చేసుకో" అనే విధంగా స్పందిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

రోజుకు జరిగే అనేక లావాదేవీల ద్వారా ఈ అదనపు వసూళ్లు గణనీయమైన మొత్తానికి చేరుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా మీ సేవ అధికారులు వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు..

- ❍ 21వ డివిజన్‌లో సర్ ప్రత్యేక మ్యాపింగ్..
- ❍ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..




**గోదావరిఖని, జనంసాక్షి:** భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్) ప్రత్యేక మ్యాపింగ్)లో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్‌లో నిర్వహించిన ప్రత్యేక మ్యాపింగ్ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓలు) నిర్వహిస్తున్న సర్వే వివరాలను తెలుసుకొని, అధికారులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలి. అధికారులు ఇంటింటికి వచ్చినప్పుడు అవసరమైన పత్రాలు, వివరాలను అందించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, పార్టీ నాయకులు, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓలు), కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

## కలెక్టర్ పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ

## ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించుకున్న ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




**బోధన్, జూన్ 30 ( జనంసాక్షి ) :** బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను మంగళవారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో కొనసాగింది. ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొన్నారు. సరిపడా కోరంను నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎక్స్ అఫిషియోను కలుపుకుని మొత్తం 39 మందికి గాను, పూర్తి స్థాయిలో 39 మంది సభ్యులు హాజరయ్యారు. ఆయా కేటగిరీల వారీగా కో ఆప్షన్ పదవి కోసం వచ్చిన ప్రతిపాదనల మేరకు పేర్లను చదువుతూ, చేతులు ఎత్తే పద్ధతి ద్వారా నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నిక ప్రక్రియను ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రకటించిన తదుపరి 12 మంది ఎంఐఎం కౌన్సిలర్లు ఎన్నికను బహిస్కరిస్తున్నామని ప్రకటించి సమావేశం హాల్ నుండి బయటకు వెళ్లిపోయారు. మిగతా సభ్యులతో ఎన్నిక ప్రక్రియను కొనసాగించారు. నాలుగు కోఆప్షన్ పదవులకు గాను మొత్తం 35 దరఖాస్తులు రాగా, పేర్లను చదువుతూ, చేతులు ఎత్తే పద్ధతి

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్:ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక జూన్ 30 (జనం సాక్షి)**
వీణవంక మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడిదల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని12 గ్రామాలకు గాను16 మంది లబ్ధిదారులకు 6 లక్షల 45వెయ్యిల 500 రూపాయల చెక్కులు రావడం జరిగింది. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు మంగళవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మండల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు లకు మండల లబ్ధిదారుల పక్షాన



ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్ హుస్సేన్,చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి తిరుపతి రెడ్డి,మేకల ఎల్లారెడ్డి,కూర్మిండ్ల తిరుపతయ్య,నల్ల కొండల్ రెడ్డి,మసాడి చొక్కారావు,అలె మధుసూదన్,ఎల్కపల్లి లక్ష్మణ్, రాచపల్లి సంపత్,కిరణ్ మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్,శ్రీపతి రెడ్డి, మేక వీరయ్య,నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

ద్వారా కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా నిబంధనలను పక్కాగా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ మధ్య పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నిక ప్రక్రియ జరిపించారు. మెజారిటీ సభ్యుల (19 మంది) మద్దతు మేరకు దండు సంగ్రామ్, మాసుల లక్ష్మి, మహమ్మద్ ఇమ్రాన్, రఫీయా బేగంలు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ జాదవ్ కృష్ణ ప్రకటించారు. నూతనంగా కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి నియామక ధృవీకరణ పత్రాలు అందజేశారు. కో ఆప్షన్ ఎన్నికను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందలు తెలియజేశారు. ఈ ఎన్నిక ప్రక్రియలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు దంపతులపై అసత్య ప్రచారాలు మంథని బిఆర్ఎస్ నాయకులకు మెట్‌పల్లి కాంగ్రెస్ తీవ్ర హెచ్చరిక...

మెట్‌పల్లి జూన్ 30 (జనం సాక్షి )
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీమణి (సీనియర్ ఐఏఎస్ అధికారిణి)లపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలపై మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీప్ ఫేక్, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వంటి ఆధునిక సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ, మంత్రి దంపతులపై అనుచిత పోస్టింగులు పెడుతున్న మంథని బిఆర్ఎస్ నాయకులకు వారు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు.
టీ.పి.సి.సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మెట్ పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మంత్రి పై, సీనియర్ ఐఏఎస్ అధికారిణి పై ఇష్టానుసారంగా పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర



రాజకీయాలకు పాల్పడే వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. శ్రీధర్ బాబు కి కేవలం మంథని నియోజకవర్గంలోనే కాకుండా, యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఒక నిబద్ధత గల మంచి నాయకుడిగా పేరుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు అశేషమైన అనుచర గణం, అభిమానులు ఉన్నారనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మర్చిపోకూడదు.
ఇంకోసారి సోషల్ మీడియా వేదికగా ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు చేస్తూ, వ్యక్తిగత దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, తాము కూడా చేతులకు పని చెప్పాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. చట్టపరంగా, రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని, తక్షణమే ఇలాంటి అసత్య ప్రచారాలు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్, యూత్ నాయకులు నల్లూరి సాగర్, బైండ్ల శ్రీకాంత్, దినేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నిరుపేద లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**హుజురాబాద్, జూన్ 30 (జనం సాక్షి) :**
ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో నిరుపేదలైన లబ్ధిదారులకు సంక్షేమం అభివృద్ధి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు రూ. 30 లక్షల విలువ చేసే చెక్కులను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ...నిరుపేదలు పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో అండగా ఉంటుందని, ఇప్పటివరకు హుజురాబాద్ లో సుమారు 10కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకత పాటిస్తున్నాం,డబ్బులు అడిగితే సస్పెండ్ కి వెనకాడం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పారదర్శకతను పాటిస్తున్నామని త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వబోతున్నామని అన్నారు.సంక్షేమ పథకాల విషయంలో ఏవరైనా డబ్బులు అడిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజా ప్రజాప్రతినిధులు, మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థి ఆధ్వర్యంలో మెట్ పల్లి ఆర్డీవోకి వినతి పత్రం

**మెట్ పల్లి, జూన్ 30 (జనం సాక్షి )**
ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యార్థుల ఫీజుల రియంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో నిరుపేద విద్యార్థులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని బీసీ విద్యార్థి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను భావి భారత విద్యార్థుల భవిష్యత్తును కాలరాసే విధంగా ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని తొలగించేందుకు ప్రయత్నం చేస్తుంది బీసీలకు విద్యను అందని ద్రాక్షల చేస్తున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని మానుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రభుత్వ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయకపోవడంతో ఉన్నత విద్య కోసం విద్యార్థుల తమ కళాశాలలో చదివిన సర్టిఫికెట్లను ఫీజు బకాయిలు ఉన్నదంటు కళాశాల నిర్వాహకులు విద్యార్థుల




భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించాలి నిరుపేదలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల జులై మాసంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల యువతతో పాటు ఇతర వర్గాలతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం మెట్పల్లి పట్టణ అధ్యక్షుడు రాజ్ కుమార్ యాదవ్, ఎండి ముక్తార్ చరణ్, మహేష్,కారం సాయివర్ధన్, కార్తీక్ పాల్గొన్నారు.

# మిత్రుని పేరుతో ఫ్రెండ్స్ అన్నదానం

**మెట్ పల్లి జూన్ 30 (జనంసాక్షి )**



చిన్నతనం నుండి వారితో కలిసి మెలిసి తిరిగిన మిత్రుడు మైలారపు ప్రశాంత్ (సురేష్) గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందడంతో ఆయన పేరుతో ఫ్రెండ్స్ కల్చరల్ సభ్యులు మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బిట్లుగు కార్తీక్, ఆగ సురేష్, కమటం భరత్, పారిపెల్లి రాజు, చిట్యాల అరుణ్, కోట రాజేందర్, బాలే రాజ్ పాల్, కట్ట లక్ష్మణ్, , పారిపెల్లి సుధాకర్, రాంపెల్లి నాగేష్, సొగాల అంజి, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపాలిటీ కో-ఆప్షన్- ఎన్నికలను బహిష్కరించిన బీజేపీ, ఎంఐఎం సమావేశాలు నిర్వహించాలని డిమాండ్





**బోధన్, జూన్ 30 ( జనంసాక్షి ) :** బోధన్ మున్సిపాలిటీలో మంగళవారం నిర్వహించిన కో ఆప్షన్ ఎన్నికలను భారతీయ జనతా పార్టీ ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లు బహిష్కరించారు. మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండా ఒకేసారి కోఆప్షన్ ఎన్నిక, జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడంపై బిజెపి, ఎంఐఎం కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్, బీఆర్?ఎస్? అనైతిక పొత్తును నిరసిస్తూ బీజేపీ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు. పట్టణంలో ఉన్న సమస్యలపై చర్చించాల్సింది పోయి ఎజెండా అంశాలను చర్చించకుండానే కేవలం నిమిషాల వ్యవధిలోనే జనరల్? బాడీ మీటింగ్?ను ముగించడంపై బీజేపీ, ఎంఐఎం కౌన్సిలర్లు నిరసన తెలిపారు. సమావేశం హాల్? నుంచి బయటకు వచ్చి నినాదాలు చేశారు. పూర్తిగా ఏకపక్షంగా జనరల్ ? బాడీ సమావేశం నిర్వహించారని, ఎలాంటి సమస్యలను చర్చించకుండానే ముగించారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం, బిజెపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు..

### 20లక్షలతో రహదారి నిర్మాణం, గుంతల బాధకు చెక్..



**ముత్తారం జూన్ 30 (జనంసాక్షి):** మైదంబండ గ్రామస్తులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ముత్తారం మండలం మైదంబండ గ్రామంలోని మెయిన్ రోడ్ నుంచి బిసి కాలనీ వరకు రహదారి గుంతలమయంగా మారి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురదతో నడవలేని పరిస్థితి. గ్రామస్తుల వినతి మేరకు గ్రామ పంచాయతీకి ఎంజిఎన్ఆర్ జిఎస్ పథకం ద్వారా మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో 20లక్షలు మంజూరు చేశారు.మంగళవారం పెద్దపెల్లి డిసి సి ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, పంచాయతీ కార్యదర్శి ఫాయాజ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.గ్రామంలో సీసీ రోడ్డు పనులుతొందరగా పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు.రోడ్డు లేక చాలా ఇబ్బంది పడ్డాం. ఇప్పుడు పనులు మొదలవడం సంతోషంగా ఉంది" అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు రేకుంట్ల దివ్యరాణి రాజు,బియ్యని పద్మ రాజబాబు,ఎర్రం సౌందర్య నరేష్,జక్కుల చంద్రమౌళి,గట్టుస్వామి, ధార శంకర్,నాయకులు బూడిద శ్రీనివాస్,బియ్యని రాజేందర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రైపిల్ షూటింగ్ చాంపియన్నిప్లో రజత పతకం సాధించిన సిద్దార్థ విద్యార్థిని

## సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి..



కరీంనగర్ బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో తెలంగాణ 12వ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ 8 రోజుల పాటు సాగిన - 2026 పోటీలు రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 1260 మంది షూటర్లు పాల్గొన్నారని సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... మా సిద్ధార్థ పాఠశాల విద్యార్థిని సబ్ జూనియర్స్ గర్ల్స్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న కె.హైద్రిక ఉత్తమ ప్రతిభ కనబర్చి రజిత పతకం సాధించిందని తెలిపారు. అక్టోబర్ నెలలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైదని ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని కె.హైద్రిక ను చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందిస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనడం వల్ల పిల్లలో ఏకాగ్రత శక్తి పెరుగుతుందని, విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్న రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఇతర విద్యార్థులు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు.

# పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా కుమార్

## ప్రజలకు ఆర్టీఐపై అవగాహన కల్పిస్తాం : నూతన అధ్యక్షుడి వెల్లడి



**ముత్తారం, జూన్ 30(జనంసాక్షి):** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ముత్తారం మండల అధ్యక్షుడిగా మచ్చుపేట గ్రామానికి చెందిన కుమార్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దాబ్బేట సతీష్ ఆధ్వర్యంలో జాతీయ జంగిటి శ్రీనివాస్ ఈ నియామకాన్ని ప్రకటించారు.జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి హాజరైన ఆర్టీఐ కార్యకర్తల సమక్షంలో కుమార్ను మండల అధ్యక్షుడిగా ప్రకటించారు.జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిటీ నాయకులు ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ పారదర్శకత కోసం, అవినీతి నిర్మూలన కోసం, ప్రజలకు సమాచారం అందించడానికి నిజాయితీగా కృషి చేస్తాను" అని కుమార్ ప్రమాణం చేశారు.సమాచార హక్కు చట్టం-2005 ప్రజల చేతిలో ఉన్న వజ్రాయుధం.కానీ గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి దీనిపై అవగాహన లేదు అని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఆర్టీఐ కార్యకర్తలను తయారు చేస్తూ పంచాయతీ నిధులు,ఉపాధి హామీ బిల్లులు, పెన్షన్ల జాబితా, రేషన్ షాపు వివరాలు... ప్రతి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తాం" అని అన్నారు.ఎవరైన అధికారులు సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తే కమిషన్కు అప్పీల్ చేసి ప్రజల పక్షాన నిలబడి పోరాడతం అని అన్నారు.నా ఫోన్ నంబర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది" అని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చొప్పదండి, జూన్ 30 (జనం సాక్షి):** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలను వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సూచించారు. చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని రికార్డులను తనిఖీ చేసి ,పల్స్ పోలియో కార్యక్రమం అమలు ను పరిశీలించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట డిస్టిక్ ట్రైనింగ్ టీం ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ ఉమాశ్రీ , పి ఓ డాక్టర్ సన జువేరియా, మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన, డాక్టర్ శ్రీదేవి , డాక్టర్ జాకీర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన అధికారికి ఘన సన్మానం




రామగిరి జనం సాక్షి 30 :

మంగళవారం: రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఓసీపీ-2 ఉపరితల గని మేనేజర్ కె. వెంకట రామారావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాల అధిపతులు కలిసి వెంకట రామారావును శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కె. వెంకట రామారావు సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలు, గనులు, విభాగాల్లో పలు హోదాల్లో విధులు నిర్వహిస్తూ విధేయత, అంకితభావంతో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలు సంస్థ ఉద్యోగులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, ఆనందంగా శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్లు ఎ. ఉదయభాస్కర్, వి. దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, సి.జె. సురేఖ, రాజేంద్ర కుమార్, బి. సుదర్శనం, షబ్బీరుద్దీన్, ఆసిఫ్ యాసిన్, ప్రాజెక్ట్ ఇంజినీర్లు చంద్రశేఖర్, జ్ఞానసంబంధన్తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన లైన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**కథలాపూర్ జూన్ 30 (జనం సాక్షి)**

లైన్స్ క్లబ్ ఆఫ్ కథలాపూర్ మండలంలోని 320జి నూతన కార్యవర్గం అధ్యక్షులు జవిడి ప్రతాపరెడ్డి సెక్రెటరీ పిడుగు ప్రసాద్ రెడ్డి ట్రెజరీ పురుకుటపు సంతోష్ రెడ్డి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో లయన్ గుంటుక చంద్రప్రకాష్ పి ఎం ఎఫ్ జె. ఫస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ కుందారపు మహేందర్ జోన్ చైర్ పర్సన్ ఆడెపు మధు అల్లాడి ప్రవీణ్ మరియు లయన్ సభ్యులు తాళ్లపల్లి సతీష్ గౌడ్ రిక్కల సంజీవ్ రెడ్డి కొమ్ముల కిషన్ రెడ్డి దాసరి రామ్ గోపాల్ పిడుగు సంజీవరెడ్డి మామిడిపల్లి శ్రీనివాస్ రెడ్డి అల్లే పరమేశ్వర్ లయన్ సభ్యులు పాల్గొన్నారు.





## బోధన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్స్‌ల పంపిణీ

**బోధన్, జూన్ 29 ( జనంసాక్షి ) :**
రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో కుట్టు మిషన్లు మరియు గ్యాస్ ఐరన్ బాక్స్‌లను సోమవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోధన్ ఆర్డీవో విజయ కుమారి, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి హాజరై లబ్ధిదారులకు 6 కుట్టు మిషన్లు మరియు 4 గ్యాస్ ఐరన్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో విజయ కుమారి మాట్లాడుతూ, లబ్ధిదారులు అందుకున్న కుట్టు మిషన్లు, గ్యాస్ ఐరన్ బాక్స్‌లను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులను ఆమె అభినందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి మాట్లాడుతూ, సమాజంలోని అవసరమైన వారికి చేయూతనిచ్చే రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ అధ్యక్షులు ఓంకార్ శ్రీనివాస్ రాజు, కార్యదర్శి అల్లే రమేష్, కోశాధికారి తూము రవీందర్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ బోధన్ సభ్యులు, లబ్ధిదారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ

రామగిరి, (జనంసాక్షి):



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో సింగరేణి కాంట్రాక్టర్ చిలువేరు వెంకటేశం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్లేట్స్, 40 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలువేరు వెంకటేశం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఈశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని, చిలువేరు వెంకటేశం అందించిన విద్యా సామగ్రి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సతీష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఆర్ఆర్ అటనామస్ కళాశాల డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

### 78 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థుల ఘనత

**కరీంనగర్ టౌన్, జూన్ 29 ( జనం సాక్షి)**
శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటనామస్ కళాశాల డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ మరియు అధ్యాపకుల బృందం కలిసి ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, పరీక్షల నియంత్రణ అధికారి సంయుక్తంగా మాట్లాడుతూ, ప్రస్తుత విద్యాసంవత్సరం ఆరవ సెమిస్టర్ పరీక్షలలో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎస్ఆర్ఆర్ కళాశాల స్వయంప్రతిపత్తి హోదా పొందిన తర్వాత, ఇక్కడి నుండి విజయవంతంగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పోటీ ప్రపంచంలోకి అడుగుడుతున్న రెండవ బ్యాచ్ విద్యార్థులు వీరే కావడం విశేషమని వారు పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఫలితాలను వలీజీఎతీజీనిఇఞ్ఞ.ఇనీఎ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ నితిన్ పాఠక్, టి. రాజయ్య, టిజిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు టి. కరుణాకర్, డాక్టర్ ఎం. మల్లారెడ్డి, అకాడమిక్ సమన్వయకర్తలు డాక్టర్ ఏ. శంకరయ్య, కట్టా వేణు, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ హర్జ్యోత్ కౌర్, అటనామస్ సమన్వయకర్త ఠ స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### అధ్యక్షుడిగా మ్యాడం శివకాంత్ పటేల్, కార్యదర్శిగా బట్టు వినోద్ బాధ్యతల స్వీకారం

**కరీంనగర్ టౌన్, జూన్ 29 (జనంసాక్షి):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ 2026?27 లయనిస్టిక్ సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు నగరంలో అత్యంత ఘనంగా జరిగాయి. క్లబ్ ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో నూతన సమితి అధికారికంగా బాధ్యతలను స్వీకరించింది. ఈ ప్రతిష్టాత్మక లయనిస్టిక్ సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుడిగా లయన్ మ్యాడం శివకాంత్ పటేల్ పిఎంజెఎఫ్, కార్యదర్శిగా లయన్ బట్టు వినోద్, ఖజాంచిగా లయన్ మెతుకు చైతన్యలు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు సంయుక్త కార్యదర్శిగా లయన్ ఐత సూరజ్, సంయుక్త ఖజాంచిగా లయన్ కంభం ప్రసాద్ బాధ్యతలు చేపట్టగా, తక్షణ మాజీ అధ్యక్షుడిగా లయన్ ముక్క శరత్ కృష్ణ నూతన కార్యవర్గానికి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లయన్ మ్యాడం శివకాంత్ పటేల్ పిఎంజెఎఫ్ మాట్లాడుతూ.. క్లబ్ సభ్యులందరూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని చెప్పారు. లయన్స్ ఇంటర్నేషనల్ యొక్క మూల సూత్రం వి సర్వ్ అనే ఆశయానికి కట్టుబడి, కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో సమాజ సేవను మరింత విస్తృతం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన క్లబ్ సభ్యులు, ఆహ్వానితులు, దాతలు, శ్రేయోభిలాషులందరికీ నూతన కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించిన బోధన్ ఆర్డీవో

**బోధన్, జూన్ 29 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని బసవతారక నగర్, పాండు తర్ఫా పోలింగ్ స్టేషన్ నెంబర్ 72, 73 లలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను సోమవారం బోధన్ ఆర్డీవో విజయ కుమారి పరిశీలించారు. సర్వేలో పాల్గొన్న బిఎల్వోలు, బిఎల్ఎలతో మాట్లాడి ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇచ్చిన గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది పని చేస్తున్న తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు.

## బోధన్ మారుతి మందిరంలో సత్యగంగ పున్నమి వేడుకలు



**బోధన్, జూన్ 29 ( జనంసాక్షి ) :**
జేష్ట మాస పౌర్ణమని పురస్కరించుకొని సోమవారం బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో సత్యగంగ పున్నమి సందర్భంగా ప్రత్యేకమై పూజలు నిర్వహించారు. ఈరోజు పౌర్ణిమ విశేషమైనటువంటి రోజును పురస్కరించుకొని సత్తెగంగాపూర్ణిమ మరియు వట వృక్షము అనగా మర్రి వృక్షము, సావిత్రి పున్నమ్మ కూడా అని అంటారని పేద పండితులు శ్రీ ప్రవీణ్ మహారాజు తెలిపారు.
ఈనాటి విశేషత సావిత్రి అయినటువంటి మహా పతివ్రత ఆ తల్లి తన భర్త ప్రాణాల కోసం ఈ యొక్క మహావృక్షం మర్రిచెట్టుని సేవించి మహావిష్ణు స్వరూపమైనటువంటి ఈరోజు ఈ వ్రతం చేయడం ఆనవాయితీ ఇది తరతరాలుగా వస్తున్నటువంటి ఆచారం కనుక ఈ రోజు ప్రత్యేకమైనటువంటి గంగా స్నానము మరియు తెప్ప ఇలాంటి విశేష కార్యక్రమాలు చేస్తే సుఖశాంతులు ప్రాప్తం అవుతాయని పురాణంలో చెప్పడం జరిగిందన్నారు. కనుక ఈరోజు ప్రత్యేకమైనటు వంటి కార్యక్రమాలు నిర్వహించినట్టుగా ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వణాధికారి ఎన్ రాములు నాయకం, భక్తులు పాల్గొన్నారు.

## 26 ఏళ్ల విశిష్ట సేవలకు ఘన సన్మానం

- **మార్కెట్ కమిటీలో వాచ్‌మన్ అనుమ లక్ష్మి పదవీ విరమణ**
- **లక్ష్మి అంకితభావంతో పనిచేసి ఆదర్శంగా నిలిచారు.**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 29 (జనంసాక్షి) :**
కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వాచ్‌మన్‌గా సుమారు 26 సంవత్సరాలపాటు నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో సేవలందించిన అనుమ లక్ష్మి - దుర్గయ్య పదవీ విరమణ సందర్భంగా సోమవారం సాయంత్రం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది కలిసి అనుమ లక్ష్మిని శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. వారి విశిష్ట సేవలను కొనియాడుతూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకుల నరసన్న పటేల్ మాట్లాడుతూ... అనుమ లక్ష్మి వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ, కర్తవ్యాన్ని దైవంగా భావించి, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారు. వారి నిజాయితీ, సేవా తత్వం, క్రమశిక్షణ మార్కెట్ కమిటీ సిబ్బందికి ఆదర్శంగా నిలిచాయి. ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమే అయినప్పటికీ, ఆమె అందించిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయి. ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఉద్యోగ జీవితంలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సహోద్యోగులు ఆమె సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సహోద్యోగులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అనుమ లక్ష్మికి ఘనంగా వీడ్కోలు పలికారు. వారి భావి జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందం, సుఖశాంతులతో నిండిపోవాలని ఆకాంక్షించారు.





## బీజేపీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా ఎన్నికైన బచ్చు శివకుమార్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట, జూన్ 30 (జనం సాక్షి):**
జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు,పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన బచ్చు శివకుమార్ (శివన్న) ఇటీవల భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా నియమించిన సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం,క్రమశిక్షణ, సేవా దృక్పథాన్ని గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనకి ఈ కీలక బాధ్యతలను అప్పగించారని నాయకులు పేర్కొన్నారు.అలాగే బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో,హిందూ దేవాలయాల పరిరక్షణ, ధార్మిక కార్యక్రమాల అభివృద్ధి, పార్టీ బలోపేతానికి బచ్చు శివకుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎండోమెంట్ విభాగానికి సంబంధించిన అంశాల్లో ఆయన అనుభవం పార్టీకి మరింత ఉపయోగపడుతుందని,
జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి,భక్తుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.బచ్చు శివకుమార్ నియామకం జమ్మికుంట పట్టణానికి గర్వకారణం అని ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయన పార్టీ కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా ధార్మిక సామాజిక కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తారని పేర్కొన్నారు.అనంతరం బచ్చు శివకుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా బిజెపి ఎండోమెంట్ జాయింట్ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ,ఎండోమెంట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణ,సనాతన ధర్మ ప్రచారం, భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేటలో పౌర హక్కుల దినోత్సవం..

**కుల మతాలకు అతీతంగా సోదర భావంతో గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి సమావేశంలో సర్పంచ్ గుళ్ళ రజిత రాజు..**

**చిగురుమామిడి జూన్ 30(జనంసాక్షి):**
సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడానికి,పౌరుల జీవన ప్రమాణాలు, రక్షణ, వివక్షతను రూపుమాపడం కోసం ప్రభుత్వం పౌర హక్కుల దినోత్సవంను నిర్వహిస్తుందని సర్పంచ్ గుళ్ళ రజిత రాజు తెలిపారు.పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత రాజు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమే అనే భావనను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆర్టికల్ 17లో పొందుపరిచిన హక్కులు కుల వివక్ష లేదా పౌర హక్కులకు భంగం వాటిల్లే సంఘటనలు జరగకుండా,ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.కులమతాలకు అతీతంగా అందరూ సమానమేనని, అంటరానితనం సామాజిక నేరమని చాటిచెబుతూ గ్రామ ప్రజల్లో సోదరభావాన్ని



పెంపొందించాలి,అలాగే కుల,మత వర్గ లింగ భేదాలు చూపించకుండా అందరూ సమానమనే భావనతో జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎంపీవో కిరణ్,జీపీఓ శ్రీనివాస్,జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం రాజయ్య,గర్ల్స్ హాస్టల్ వార్డెన్ చిగురుమామిడి మహేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోయిని విజయ్,గ్రామ ప్రజలు అంబేద్కర్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: బీసీ విద్యార్థి సంఘం

కరీంనగర్ కల్చరల్, జూన్ 30 ( జనం సాక్షి)
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎంపీ ఆర్. కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల ధర్నా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిధులు విడుదల



చేయకపోవడంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. సుమారు రూ.8 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన వారు, లేనిపక్షంలో జూలై 6న బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లో భారీ ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్, జిల్లా కార్యదర్శి దుబ్బాసి ప్రణీత్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సమీర్, జిల్లా కన్వీనర్ సాయి యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి, అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# షిఫ్టింగ్ అనుమతులు లేకుండా నూతన భవనంలో సేవలు..

### శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్‌పై సమగ్ర విచారణ జరపాలి: డీవైఎఫ్ఐ

**కరీంనగర్ టౌన్, జూన్ 30 ( జనం సాక్షి)**
కరీంనగర్‌లోని శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ నూతన భవనంలో షిఫ్టింగ్‌కు అవసరమైన చట్టబద్ధ అనుమతులు లేకుండానే వైద్య సేవలు నిర్వహిస్తోందని ఆరోపిస్తూ డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ శ్రీరామ్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించింది. ఆస్పత్రిపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, గతంలో వేరే భవనంలో కొనసాగిన శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ ప్రస్తుతం కొత్త భవనంలో వైద్య సేవలు అందిస్తోందని, ఈ మార్పుకు సంబంధించి షిఫ్టింగ్ అనుమతులు, లైసెన్సులు, భద్రతా ప్రమాణాలు, ఇతర చట్టబద్ధ అనుమతులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.నూతన భవనంలో ఇంకా నిర్మాణ పనులు కొనసాగుతుండగానే ఓపీ, ఐపీ సేవలు నిర్వహించడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆయన విమర్శించారు. చికిత్స కోసం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.ఆస్పత్రిలో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు, భవన భద్రత, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, రోగుల భద్రత తదితర అంశాలపై సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేవలం పత్రాల పరిశీలనకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు



వెల్లడించాలని కోరారు. అలాగే ఆస్పత్రిలో రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ప్రత్యేక విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య సేవలను వ్యాపారంగా మార్చి ప్రజల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని లాభాలు పొందే ధోరణిని ప్రభుత్వం ఉపేక్షించరాదని పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ, కాలుష్య నియంత్రణ బోర్డు తదితర శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి షిఫ్టింగ్ అనుమతులు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, భవన భద్రత తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి వెల్లడించాలని కోరారు.విచారణలో నిబంధనల ఉల్లంఘనలు తేలితే ఆస్పత్రి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులు ఉన్నట్లయితే వారిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు ప్రారంభించకపోతే శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్‌తో పాటు డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని డీవైఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, కృష్ణ, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి అశోక్, అరవింద్, నాయకులు జీవన్, సతీష్, నగేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీ చారిటేబుల్ ట్రస్ట్‌కు జాతీయ స్థాయి స్వర్ణ నంది అవార్డు

**కరీంనగర్ కల్చరల్, జూన్ 30 ( జనంసాక్షి)**
సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్న కేపీ చారిటేబుల్ ట్రస్ట్‌కు జాతీయ స్థాయి స్వర్ణ నంది అవార్డు ప్రదానం చేశారు. తెలంగాణ సంస్కృతి?యువత భవిష్యత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును రేలారే రేలా గంగ, తేలు విజయ, డాక్టర్ ఉప్పు రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా కేపీ చారిటేబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నాల తిరుపతి మాట్లాడుతూ, తమ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి జాతీయ స్థాయి అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తమ సేవలను మరింత విస్తరించేందుకు ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొంటూ అవార్డు అందజేసిన డాక్టర్ ఉప్పు రవీందర్, రేలారే రేలా గంగ, తేలు విజయకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలర్ సత్తన్న, సింగర్ పల్నాటి శ్యామల, ఓరుగంటి ఆనంద్, రేలారే రేలా గంగక్క, తేలు విజయ, యూట్యూబ్ నటి స్వరూప రాణితో పాటు పలువురు కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సైగా పదవి విరమణ పొందిన బుర్ర ఎల్లయ్య గౌడ్

**జనంసాక్షిలో ప్రత్యేక కథనం**

## ఎస్సై బుర్ర ఎల్లయ్య గౌడ్ జీవన ప్రస్థానం..





**గన్నేరువరం, జూన్ 30 (జనంసాక్షి):** 2026 జూన్ 30న మంగళవారం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా బుర్ర ఎల్లయ్య గౌడ్ గౌరవప్రదంగా పదవీ విరమణ పొందారు. 1970 సంవత్సరంలో కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం గ్రామంలో మధ్యతరగతి గౌడ్ కుటుంబంలో ఆయన జన్మించారు. ఆ కాలంలో కరీంనగర్ జిల్లా ఆర్థికంగా, సామాజికంగా ఎన్నో వెనుకబాటుతనాలను ఎదుర్కొంటూ ఉండేది. ముఖ్యంగా రాజకీయ, సామాజిక పరిస్థితులు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసేవి. జన్మించిన ఐదు సంవత్సరాలకే ఆయన తన తల్లిని కోల్పోయారు. ముగ్గురు అక్కాచెల్లెళ్లకు ఏకైక తమ్ముడిగా, తండ్రికి ఏకైక కుమారుడిగా ఎదిగారు. తల్లి ప్రేమను కోల్పోవడం జీవితంలో ఎప్పటికీ పూడ్చలేని లోటు. అయినప్పటికీ ఆయన అక్కాచెల్లెళ్లు, బంధువులు, పెద్దనాన్నలు, పెద్దమ్మలు, ఉమ్మడి కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు ఆయనకు అండగా నిలిచాయి. వ్యవసాయం, గీత వృత్తిపై ఆధారపడిన కుటుంబంలో పెరిగిన ఎల్లయ్య గౌడ్ చిన్ననాటి నుంచే కష్టపడి చదువుకోవడం నేర్చుకున్నారు. గన్నేరువరం ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభించి, విద్యే జీవితాన్ని మార్చగల శక్తి అని నమ్మారు. 1980 లలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించడం కూడా గొప్ప విజయంగా భావించే కాలంలో ఆయన విజయవంతంగా తన విద్యను పూర్తి చేశారు. అనంతరం కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతోంది. పోలీస్ ఉద్యోగం అంటే ప్రాణాలకు సైతం ప్రమాదం ఉన్న కాలం అది. చాలామంది ఆ పరిస్థితుల కారణంగా పోలీస్ శాఖలో చేరడానికి వెనుకాడినప్పటికీ, కుటుంబ భవిష్యత్తు కోసం, విద్య విలువను గుర్తించి, ధైర్యంగా పోలీస్ శాఖలో అడుగుపెట్టారు. ఉద్యోగంలో చేరిన మూడు సంవత్సరాల తరువాత శ్రీమతి సంధ్యారాణి ని వివాహం చేసుకున్నారు. ఆమె కుటుంబంలోకి అడుగుపెట్టిన నాటి నుంచి భర్తకు మాత్రమే కాదు, అక్కాచెల్లెళ్లు, బంధువులు, ఉమ్మడి కుటుంబ సభ్యులందరికీ ప్రేమాభిమానాలతో దగ్గరయ్యారు. సంప్రదాయ విలువలకు ప్రాధాన్యతనిచ్చే పెద్ద ఉమ్మడి కుటుంబంలో ఆమె అందరినీ తన వారిగా భావించి కుటుంబానికి బలమైన ఆధారంగా నిలిచారు. ఈ ప్రయాణంలో ఎల్లయ్య ఎప్పుడూ తన మూలాలను మరచిపోలేదు. తన గ్రామం, తన గౌడ్ సమాజం, తన ఉమ్మడి కుటుంబం, తనపై ఉన్న బాధ్యతలను జీవితాంతం గౌరవంగా నిర్వర్తించారు. కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా బంధువులకు, స్నేహితులకు, గ్రామస్తులకు ఎల్లప్పుడూ అండగా నిలిచారు. సహాయం కోరిన వారికి చేయూతనివ్వడం, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తోడ్పాటు అందించడం, అవసరంలో ఉన్నవారికి తన వంతు సహకారం అందించడం ఆయన వ్యక్తిత్వంలోని ప్రత్యేకతలు. ప్రేమ, ఆప్యాయత, బాధ్యతతో కుటుంబాన్ని ముందుకు నడిపించిన ఆయన ఒక ఆదర్శ తండ్రి, ప్రేమగల మామయ్య, బాధ్యతగల కుటుంబ పెద్ద, మనవళ్లకు ఎంతో ఆప్యాయమైన తాతయ్య. పోలీస్ ఉద్యోగ జీవితంలో ఆయన ఎన్నో కష్టాలు, సవాళ్లు, ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా నక్సలైట్ ఉద్యమం ఉధృతంగా ఉన్న కాలంలో అటవీ ప్రాంతాల్లో విధులు నిర్వహించడం, నక్సలైట్లను ఎదుర్కోవడం, వారిని లొంగదీసుకుని ప్రభుత్వ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం వంటి అత్యంత ప్రమాదకరమైన బాధ్యతలను నిర్వర్తించారు. విధి నిర్వహణలో ఎన్నోసార్లు ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ ఆయన వెనుకడుగు వేయలేదు. ఒక సందర్భంలో దొంగలను వెంబడిస్తున్న సమయంలో పోలీస్ వాహనం ప్రమాదవశాత్తు బావిలో పడిపోయింది. ఆ దుర్ఘటనలో పలువురు పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినా, ఎల్లయ్య అప్రమత్తంగా వ్యవహరించి తన ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా మరో ఇద్దరు కానిస్టేబుళ్లను కూడా రక్షించారు. 2012 సంవత్సరంలో విధి నిర్వహణలో ఉండగా జరిగిన ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం 2020లో అప్పటి మంత్రి శ్రీ గంగుల కమలాకర్ కాన్వాయ్ విధుల్లో పాల్గొంటున్న సమయంలో పోలీస్ వాహనం ప్రమాదానికి గురై మళ్లీ తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటనలు ఆయన జీవితంలో చెరగని ముద్రలు వేసినా, తన విధి పట్ల ఉన్న నిబద్ధతను మాత్రం ఏమాత్రం తగ్గించలేదు. తెలంగాణలో నక్సలైట్ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, వివిధ సామాజిక ఆందోళనలు, నిరసనలు, శాంతిభద్రతల పరిరక్షణ వంటి ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ, సమాజ శాంతి కోసం తన జీవితంలోని అమూల్యమైన సంవత్సరాలను అంకితం చేశారు. ఈ దంపతులకు ఇద్దరు సంతానం ? సాయి రోహన్ గౌడ్, లలిత్య గౌడ్. వారి జీవితంలో ఈ ఇద్దరూ ఆనందానికి, గర్వానికి ప్రతీకలుగా నిలిచారు. పిల్లలకు ఉత్తమమైన విద్య అందించాలని సంకల్పించిన వారు కరీంనగర్, హైదరాబాద్‌లోని మంచి విద్యాసంస్థల్లో చదివించారు. ఇద్దరూ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, బాధ్యతాయుతమైన పౌరులుగా, తమ తల్లిదండ్రులకు గర్వకారణమైన సంతానంగా ఎదిగారు. పేదరికం, తల్లి కోల్పోయిన బాధ, గ్రామీణ జీవితం, సవాళ్లతో నిండిన పోలీస్ సేవ, కుటుంబ బాధ్యతలు ? ఈ అన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పోలీస్ శాఖలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సేవలందించిన బుర్ర ఎల్లయ్య ఎంతోమందికి ఆదర్శప్రాయులు. వారి పదవీ విరమణ అనేది కేవలం ఒక ఉద్యోగానికి వీడ్కోలు మాత్రమే కాదు; కష్టపడి సాధించిన ఒక గొప్ప జీవిత ప్రయాణానికి గౌరవప్రదమైన ముగింపు..





## దోస్త్ డిగ్రీ ప్రవేశాలు: జూలై 2లోగా సెల్ఫ్ రిపోర్టింగ్, జూలై 4లోగా కాలేజ్ కన్ఫర్మేషన్ పూర్తి చేయాలి



**కరీంనగర్ టౌన్, జూన్ 30, ( జనం సాక్షి)** దోస్త్ మూడో విడతలో డిగ్రీ సీట్లు పొందిన విద్యార్థులు జూలై 2లోగా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ సూచించారు. నిర్ణీత గడువులోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని విద్యార్థుల సీట్లు రద్దవుతా యని తెలిపారు. అదేవిధంగా దోస్త్ మొదటి, రెండో, మూడో విడతల్లో సీట్లు పొంది సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసిన విద్యార్థులు జూలై 4లోగా కళాశాలలో కాలేజ్ కన్ఫర్మేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ఇందుకోసం ఇంటర్మీడియట్ ఒరిజినల్ టీసీతో పాటు అవసరమైన ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలను సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.గడువులోగా కాలేజ్ కన్ఫర్మేషన్ పూర్తి చేయని విద్యార్థుల సీట్లు కూడా రద్దవుతా యని హెచ్చరించారు. విద్యార్థులు నిర్ణీత తేదీలను పాటించి ప్రవేశ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.



## రైతు శ్రమకు విలువ - ఆయిల్ పామ్ సాగుకు వెలుగు

### అధిక దిగుబడి, మెరుగైన ఆదాయం, రైతు అభివృద్ధి

గన్నేరువరం, జూన్ 30 (జనంసాక్షి):
గన్నేరువరం మండలంలోని ఏడుగురు రైతులు కట్ చేసిన ఆయిల్‌పామ్ గెలలను ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ వారు సేకరించి సిద్దిపేట జిల్లా లోని నర్మెట్టలో గల ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి తరలించడం జరిగింది. ఒక టన్ను ఆయిల్‌పామ్ గెలాలా రేటు 23,852 రూపాయలు, ఆయిల్‌పామ్ గెలల ద్వారా ప్రతి నేల ఆదాయం వస్తుందని, ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఫీల్డ్ అధికారి యేసుమణి, రైతులు రమణారెడ్డి, నర్సింహారెడ్డి, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## పోచారం గ్రామాన్ని సందర్శించిన డీఎల్పీవో నాగరాజు

ఎడపల్లి, జూన్ 30 ( జనంసాక్షి ) :
ఎడపల్లి మండలం పోచారం గ్రామపంచాయతీని మంగళవారం బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు సందర్శించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ త్రీ ఫేజ్ మోటార్ కరెంట్ బిల్లుల విషయంలో, పారిశుధ్యంపై కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, పంచాయతీ సెక్రటరీ పద్మ, ఉప సర్పంచ్ జక్కు పూజిత, వార్డు మెంబర్ గైని సుధాకర్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.





## అన్న - అక్క మెంటార్షిప్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ జై కిషన్ ఓర్యా..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదవ సెమిస్టర్, ఏఈడీపీ కోర్స్ చదివే మూడవ సంవత్సరం విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న - అక్క మెంటార్షిప్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో బిఏ, బీకాం, బీఎస్సీ, ఐదవ సెమిస్టర్, ఏఈడీపి థర్డ్ సెమిస్టర్ విద్యార్థులకు టీచింగ్ ఇంటర్న్షిప్ ఆన్ ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓర్యా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ, కళాశాల విద్యా మార్గదర్శకత్వం లో జరుగుతున్న ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, ఉపాధి నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. శిక్షణ లోని ప్రాథమిక అంశాలు, కోడింగ్, డాటా సైన్స్, ఫిజికల్ కంప్యూటింగ్, మిషన్ లెర్నింగ్, ఏఐ టూల్స్, డిజిటల్ కమ్యూనికేషన్ గురించి కళాశాల నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి. శారద, డాక్టర్ వి. నరేష్, డాక్టర్ అజయ్ కుమార్ విద్యార్థులకు వివరించారు. ఇలా ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ పొందిన అన్న - అక్కలు (సీనియర్ విద్యార్థులు) దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఇలా పాల్గొన్న విద్యార్థులకు యూనివర్సిటీ ఎగ్జామ్స్ లో ఒక ప్రత్యేకమైన క్రెడిట్ కేటాయిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు, ఐ క్యు ఎ సి కో ఆర్డినేటర్ పి. సవిత, పి.శ్రీదేవి, డాక్టర్ డి.కిరణ్మయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కలిసిన బాపునగర్ సర్పంచ్ నగునూరి అనురాధ



**ఎడపల్లి, జూన్ 30 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామంలో మంగళవారం ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని బాపునగర్ గ్రామ సర్పంచ్ నగునూరి అనురాధ శేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛ అందించిన సర్పంచ్ నగునూరి అనురాధ శేఖర్ గ్రామంలోని పలు అభివృద్ధి విషయాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంట ఉప సర్పంచ్, పాలకవర్గం, గ్రామస్తులు ఉన్నారు.



## 242 మందికి రూ.57.35 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కరీంనగర్ టౌన్, జూన్ 30 (జనంసాక్షి)**
కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన 242 మంది లబ్ధిదారులకు సుమారు రూ.57.35 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం పంపిణీ చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఆయన, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల సమయంలో ఎంతో అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని గంగుల కమలాకర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బోరు బావికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం



**మల్లాపూర్ జూన్ 30 (జనం సాక్షి)**
మండలంలోని సాతారం గ్రామంలో మహాలక్ష్మి దేవాలయము మరియు పోచమ్మ దేవాలయాలకు నీటి వసతులు లేనందున గ్రామ పంచాయతీ మరియు విడిసి ఆధ్వర్యంలో మంగళవారం వెల్మ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకువినతి పత్రం, మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ , ఉప సర్పంచ్ బేతి జగన్ రెడ్డి మరియు వీడీసీ పెద్ద మనుషులు కట్కం బుచ్చిరెడ్డి, కూర్మ చిన్నారెడ్డి,జంగం నాగభూషణం సాతారంలో గల పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది "పోచమ్మ టెంపుల్, మరియు మహాలక్ష్మి అమ్మ టెంపుల్" దగ్గర వాటర్ సమస్య వుండటం వల్ల నర్సింగరావు కుచెప్పగానే సానుకూలంగా స్పందించి బోర్ వేయిస్తానని మాట ఇవ్వడం వలన సాతారం గ్రామ ప్రజల తరుపున జువ్వాడి నర్సింగరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.



## కొత్తపల్లి చేనేత సంఘ విజేతలకు గంగుల కమలాకర్ అభినందనలు

**కరీంనగర్ టౌన్, జూన్ 30 ( జనం సాక్షి)**
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి చేనేత సహకార సంఘ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మంగళవారం మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.విజేతలకు గంగుల కమలాకర్ శాలువాలు కప్పి సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని, సంఘాన్ని మరింత బలోపేతం చేసి సభ్యుల ప్రయోజనాలను కాపాడేలా కృషి చేయాలని సూచించారు.చేనేత రంగం అభివృద్ధికి సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, నూతన కమిటీ సభ్యులు ఐక్యంగా పనిచేసి చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దూస మునీందర్, ఉపాధ్యక్షుడు నడిమెట్ల చంద్రమౌళి, కోశాధికారి సిరిపురం హనుమండ్లు, డైరెక్టర్లు ఎలిగేటి రాజేశం, కోడూరి రాజేశం, బీఆర్ఎస్ నాయకులు జమీల్ ఉద్దీన్, ఎస్కే బాబా, రాం బాబు, శ్రీకాంత్, ఫక్రుద్దీన్, సుధాకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## టీజీఆర్పీడీసీఎల్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ

**కరీంనగర్ టౌన్, జూన్ 30 (జనంసాక్షి)**
తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఆర్పీడీసీఎల్) ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థల ప్రైవేటీకరణకు మార్గం సుగమం చేసే చర్యల్లో భాగంగానే టీజీఆర్పీడీసీఎల్ ఏర్పాటు నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. ఈ నిర్ణయం అమలైతే క్రాస్ సబ్సిడీ విధానం రద్దై గృహ విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడుతుందని, స్మార్ట్ మీటర్లు, ప్రీపెయిడ్ మీటర్ల అమలుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థల అప్పులను కొత్త రైతు డిస్కంపై మోపడం వల్ల రైతాంగంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, వ్యాపారులు, సాధారణ వినియోగదారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని, విద్యుత్ కోతలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యుత్ ఉద్యోగులపై పనిభారం పెరిగి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు అధికమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యు. శ్రీనివాస్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి, ఏఐఏడబ్ల్యూయూ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్, జి. శ్రీనివాస్, కోశాధికారి జి. రాజేశం, సహాయ కార్యదర్శి పున్నం రవి, ఏఐకేఎస్ నాయకులు గుండేటి వాసు, కునమల్ల మహేష్‌తో పాటు పలువురు కార్మిక, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌ను కలిసిన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్

### కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పై దిశానిర్దేశం చేసిన పార్టీ నేషనల్ చీఫ్ - నితిన్ నబిన్



**కరీంనగర్ బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి) :**
హైదరాబాద్ వేదికగా మంగళవారం రోజున జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కోలగని శ్రీనివాస్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కైవసం చేసుకుని, మేయర్ పీఠాన్ని దక్కించుకున్నందుకు నితిన్ నబిన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సన్మానించారు. కరీంనగర్ నగరపాలక సంస్థకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పనిచేయాలని మేయర్ కు నితిన్ నబిన్ సూచించారు. అలాగే బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర పరిశీలకులు సునీల్ బన్సల్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగర కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకోవడం పట్ల సునీల్ బన్సల్ సంతోషాన్ని వ్యక్తం చేసి మేయర్ ను సునీల్ బన్సల్ అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... "పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ స్వయంగా అభినందించి సన్మానించడం తనకు మరిచిపోలేని అనుభూతిని ఇచ్చిందని, వారి సూచనలను శిరసా వహిస్తామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం స్మార్ట్ సిటీ, అర్బన్ డెవలప్మెంట్ నిధులతో నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రతి డివిజన్ సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతాం" అని మేయర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



## ఖనిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
జాతీయ వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ యూత్ ప్రాజెక్టు, నీఫా, గాంధీ స్మారక నిధి తెలంగాణ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్న మంగళవారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని అడ్డగుంటపల్లిలోనీ శ్రీరామ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కె.యాదవ రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా 58వ డివిజన్ కార్పొరేటర్ మేకల సమ్మయ్య యాదవ్, 60వ, డివిజన్ కార్పొరేటర్ మేకల శారద సమ్మయ్య యాదవ్,గౌరవ అతిథులుగా ప్రముఖ కవి ఏలెలేశ్వరం వెంకటేశ్వర్లు, శ్రీరామ విద్యానికేతన్ కరస్పాండెంట్ ఎస్. వెంకటేశ్వరరావు, డాక్టర్ నరేష్, డాక్టర్ లక్ష్మి వాణి, డాక్టర్ యం.శంకర్ లింగం పాల్గొన్నారు.ఈ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో, ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న పలువురు ఆర్ఎంపీ, పిఎంపి, పట్టభద్ర డాక్టర్స్ ను ఘనంగా సన్మానించారు. శాలువ, ఒకమొక్క, గాంధీ, వివేకానంద సాహిత్యంతో అందులో గౌతమినగర్ నుండి డాక్టర్ సదానంద మహారాజ్, ఖాజీపల్లి నుండి డాక్టర్ సాగర్, పెద్దంపేట నుండి డాక్టర్ యాదగిరి గౌడ్,అడ్డగుంటనుంది డాక్టర్ రవి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ వీరసింగ్ ఠాకూర్, కాకతీయనగర్ డాక్టర్ అశోక్ బాబు, డాక్టర్ కె. వెంకటేష్ మాతంగి కాలనీ, డాక్టర్ యం. రమేష్ కాకతీయనగర్, డాక్టర్ శంకర్ రాజీవ్ నగగర్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భగవంతుని తరువాత భగవంతుడు వైద్యుడు అని, వారు సమాజ ఆరోగ్య రక్షణలో అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని వారి సేవలను కొనియాడారు, ఏ సమయం లోనైన శారీరక ఆపద సంభవిస్తే తొలుత ప్రాణాపాయ స్థితి నుండి కాపాడేది డాక్టర్ అని, అందుకు సమాజంలో వారికి సముచిత గౌరవం ఉందని, దాన్ని గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అజయ్ డెంటల్ హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వర్షాకాలంలో అప్రమత్తతే ఆయుధం

### పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులకు చెక్: డా. అరవింద్

### ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించండి.. జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించండి



**సిరికొండ జూన్ 30 (జనంసాక్షి):**
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అరవింద్ సూచించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.
మురికి నీరు, నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయని ఆయన తెలిపారు. ఇళ్ల చుట్టుపక్కల ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటిస్తూ నీటి నిల్వలను పూర్తిగా తొలగించాలని సూచించారు. ఎయిర్ కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ కప్పులు తదితర వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని పేర్కొన్నారు.వర్షాకాలంలో కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, విరేచనాలు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున తాగునీటిని తప్పనిసరిగా కాచి, చల్లార్చి, వడపోసుకుని తాగాలని సూచించారు. అలాగే నిద్రించే సమయంలో దోమతెరలను ఉపయోగించాలని, ఇళ్ల కిటికీలకు దోమలు రాకుండా జాలీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.బయట ఆహారం, ఎక్కువసేపు నిల్వ ఉంచిన పదార్థాలను తీసుకోవద్దని, వేడి వేడిగా ఉండే తాజా ఆహారాన్నే తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కాలంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.
తీవ్రమైన జ్వరం, ఒంటి నొప్పులు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని డా. అరవింద్ సూచించారు. ఆర్ఎంపీల వద్ద చికిత్స చేయించుకోవడం లేదా మెడికల్ షాపుల నుంచి సొంతంగా మందులు కొనుగోలు చేసి వాడటం ప్రమాదకరమని హెచ్చరించారు.ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సూచించిన జాగ్రత్తలు పాటిస్తే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని డా. అరవింద్ తెలిపారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో 'అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్ పోస్టర్ డ్రాయింగ్ పోటీ ప్రారంభం

**కరీంనగర్ కల్చరల్, జూన్ 30 ( జనం సాక్షి)**



చిన్నారుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్?137ఏ కరీంనగర్, వాసుదేవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్' పోస్టర్ డ్రాయింగ్ పోటీని శ్రీ సరస్వతి శిశు మందిర్ (సీబీఎస్ఈ) పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు.ఈ ఏడాది అలయన్స్ ఇంటర్నేషనల్ ప్రకటించిన ప్రకృతి ప్రేరణ ? మన భవిష్యత్తు కోసం వాతావరణం అనే అంశంపై ఈ పోటీ నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని విద్యార్థుల్లో సృజనాత్మకత ద్వారా విస్తరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలో 4 నుండి 8 సంవత్సరాలు, 9 నుండి 13 సంవత్సరాల రెండు వయో విభాగాల్లో విద్యార్థులు పాల్గొనవచ్చు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులందరికీ అవకాశం కల్పించారు. పోటీకి సంబంధించిన పోస్టర్లను జూలై 13లోపు అలయన్స్ జిల్లా గవర్నర్ కార్యాలయానికి సమర్పించాలని, జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ చిత్రాలను అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు.విజేతలకు మొదటి బహుమతిగా రూ.25 వేల నగదు, రెండో బహుమతిగా రూ.15 వేల నగదు, మూడో బహుమతిగా రూ.5 వేల నగదు అందజేయనున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉత్తమ చిత్రాలకు అలయన్స్ ఇంటర్నేషనల్ మ్యాగజైన్‌లో ప్రచురితమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. గాలి, నీరు, అడవులు, భూమి వంటి సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థులు తమ చిత్రాల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని సమాజానికి చేరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, పులాల శ్యామ్, సుద్దపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, సాగర్ రెడ్డి, అచీవర్స్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గుగ్గిలాపు రమేష్, గుజ్జా శ్రీనివాస్, శ్రీ సరస్వతి శిశు మందిర్ (సీబీఎస్ఈ) పాఠశాల ప్రిన్సిపాల్ రణధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం ప్రత్యేకం

**వైద్యం నా వృత్తి.. సేవ నా ధ్యేయం - మూడు దశాబ్దాలుగా ప్రజారోగ్యానికి అంకితమైన డాక్టర్**



**కరీంనగర్ టౌన్, జూన్ 30 ( జనంసాక్షి)**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజారవాణా సంస్థలో మూడు దశాబ్దాలుగా వైద్యాధికారిగా సేవలందిస్తూ వేలాది మందికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్న వైద్యుడి సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. కరీంనగర్ సమీపంలోని ఓ చిన్న గ్రామంలో జన్మించిన ఆయన వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించి, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ప్రజారవాణా సంస్థలో వైద్యాధికారిగా సేవలందిస్తున్నారు.వైద్య సేవలతో పాటు రచనలు, కవిత్వం, వైద్య అవగాహన వ్యాసాలు రాస్తూ సమాజంలో ఆరోగ్య చైతన్యం కల్పిస్తున్నారు. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు దీపం పేరిట మధుమేహ నియంత్రణపై ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో అవగాహన పెంచుతున్నారు.వైద్య వృత్తిలో తనకు ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, మధుమేహంతో బాధపడుతున్న గర్భిణికి తొమ్మిది నెలల పాటు ప్రత్యేక చికిత్స అందించి ఆరోగ్యవంతమైన శిశువు జన్మించేందుకు తోడ్పడగా, ఆ కుటుంబం తమ కుమారుడికి తన కలం పేరు "ఋషి"ని పెట్టుకోవడం జీవితంలో మరపురాని సంఘటనగా పేర్కొన్నారు. అలాగే తన "ఋషి ఫౌండేషన్" ద్వారా ప్రతి పుట్టినరోజు వందలాది మందికి ఉచిత వైద్యం, మందులు అందించడం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ప్రజారవాణా సంస్థలో చేసిన సేవలకు గుర్తింపుగా ఖమ్మం జిల్లాలో పలువురు డ్రైవర్లు తన ఫోటోను ఇళ్లలో ఉంచుకోవడం తనకు లభించిన గొప్ప గౌరవమని చెప్పారు. మేడారం మహాజాతరలో 16 సార్లు, భద్రాచల శ్రీరామనవమి ఉత్సవాల్లో 30 సార్లు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి భక్తులకు సేవలందించడం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. కుటుంబ సభ్యుల సహకారమే తన విజయానికి మూలమని పేర్కొంటూ, తన కుమార్తె త్రిభువన భార్గవి వైద్య విద్యలో ప్రవేశించి, కోవిడ్-19 మహమ్మారి సమయంలో ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వర్తిస్తూ కరోనా బాధితులకు వైద్యం అందించడం, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వ ప్రశంసలు అందుకోవడం తనకు అత్యంత గర్వకారణమని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుడు, భూదాన్ ఉద్యమ కార్యకర్త, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కీ.శే. నర్సింహారావు మనవడిగా సేవా భావాన్ని వారసత్వంగా పొందిన ఆయన, తండ్రి హరికిషన్ రావును తన వైద్య విద్యకు ప్రధాన స్ఫూర్తిగా పేర్కొన్నారు.నేను చూశాను జీవితం ముద్దని నగ్నంగా... దగ్గరగా... అంటూ తన కవిత్వంలో జీవితాన్ని ఆవిష్కరించిన ఈ వైద్యుడు, వైద్యం అనేది కేవలం వృత్తి కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని తన జీవన ప్రయాణంతో నిరూపిస్తున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయనలాంటి సేవామూర్తుల సేవలను గుర్తుచేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత.



## ఆపన్నులకు అండగా సీఎం సహాయ నిధి

### తాళ్ల రామడుగులో లబ్ధిదారులకు చెక్కుల అందజేత

**రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ..**

**పేద కుటుంబాలకు ఆర్థిక ఊరట**

**సిరికొండ జూన్ 30 (జనంసాక్షి):**
సిరికొండ మండలం తాళ్ల రామడుగు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ చెక్కులను అందజేశారు.
ఆరోగ్య సమస్యలు, అత్యవసర వైద్య చికిత్సలు మరియు ఇతర ఆపద పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా అందించారు. ఆవుల సాయిలతకు రూ.14 వేల, దర్శనం లక్ష్మికి రూ.11 వేల, నాంపల్లి బాలయ్యకు రూ.9 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి సంతోష్ మాట్లాడుతూ ఆపద సమయంలో పేద, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లికొండ నవీన్, 9వ వార్డు సభ్యులు పెల్లి రాజేశ్వర్, గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందేళ్ల శ్రీనివాస్, బండారి నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన సదస్సు

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్..





**మెట్ పల్లి జూన్ 30 (జనంసాక్షి )**
మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి, రాజేశ్వరరావుపేట, చెర్లకొండాపూర్, జగ్గాసాగర్, ఆత్మనగర్, రామలచక్కపేట గ్రామాల్లో నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన సదస్సుల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పాల్గొని, అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు. బూత్ స్థాయి నాయకులు, బియేల్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసిందని ఆరోపించారు. రైతులకు అవసరమైన సమయంలో యూరియా కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రైతుబంధు వంటి పథకాల అమలులో కూడా రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.రైతుల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.అలాగే త్వరలో ప్రారంభం కానున్న భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని, ప్రతి కార్యకర్త ఉత్సాహంగా పాల్గొని పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు,బియేల్ లు బూత్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..

### రూ 20లక్షల సీసీ రోడ్ల నిర్మాణం పనుల ప్రారంభంలో సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్

**చిగురుమామిడి జూన్ 30(జనంసాక్షి):**
గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో 20లక్షల రూపాయల ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను సర్పంచ్ సన్నిళ్ళ కవిత వెంకటేశ్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు సహకరిస్తేనే గ్రామం అభివృద్ధి జరుగుతుందని, అందరు సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్లకొండ నరేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గోల్లేని సంపత్,వార్డు సభ్యులు బొమ్మగాని వెంకటేశం గౌడ్,అన్నెవేని శ్రీనివాస్,కూన సురేశ్,గట్టు మంజులసంపత్, చెన్నవేని మానససతీశ్,దారవేని రమసమ్మయ్య,మౌటం స్వామి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నరాల రాజయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కలువల సంపత్ రెడ్డి,మంద ఎల్లయ్యతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హోంగార్డుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోంగార్డుల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా హోంగార్డులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా, వాటిని శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రజా సేవలో హోంగార్డులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. హోంగార్డుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కమిటీ పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి నర్సింగ రావు

**మెట్ పల్లి, జూన్ 30(జనంసాక్షి)**
మహిళల రక్షణ, భద్రత, సాధికారత, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగిత్యాల జిల్లా కమిటీ పరిచయ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన శ్రీదేవిని జువ్వాడి నర్సింగ్ రావు అభినందిస్తూ, మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ, సామాజిక చైతన్యం మరియు మహిళా సాధికారత కోసం సంస్థ చేపట్టే కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సమాజంలో మహిళలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ నీల గండి ఆంజనేయ స్వామికి బోగు బండారి

**రుద్రంగి జూన్ 30 (జనంసాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో మానాల అడవుల్లో వెలిసిన శ్రీ నీలగండి అభయ ఆంజనేయ స్వామివారికి మంగళవారం రోజున అడ్డ బోర్ తండా వాసులు సిరా నైవేద్యంతో బోగు బండారి సమర్పించారు.ఈ సందర్భంగా తండావాసులు సర్పంచ్ మంజుల రాజు మాట్లాడుతూ... నీల గండి అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం ఇలాగే ఆంజనేయస్వామికి బోగు బండారి సమర్పిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అడ్డపూర్ తండావాసులు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ముత్తారం జూన్ 03(జనంసాక్షి)**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామానికి చెందిన శివకుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.41,000 చెక్కును కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షుడు మాజీ జడ్పీటిసి చొప్పరి సదానందం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కు అందుకున్న శివకుమార్ కుటుంబ సభ్యులు సహకరించిన నాయకులకు తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెగడ తిరుమల కుమార్,ఉపసర్పంచ్ సింగనవేన సదానందం,గ్రామశాఖ అధ్యక్షుడు కాశివోజుల శ్రీనివాస్ తోపాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓడేడ్ లో పౌర హక్కుల దినోత్సవం..



**ముత్తారం జూన్ 30(జనంసాక్షి ):**
ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు.ఎక్కడా కూడా అంటరానితనం అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు.గ్రామంలో ఎలాంటి కులవివక్ష అనే మాటలు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బుర్ల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, ఏ ఎస్సై తిరుపతి రెడ్డి,జిపివో కుమారస్వామి,సిఆర్పి సమ్మయ్య, ఫీల్ అసిస్టెంట్ రత్న సురేష్,కారోబార్ అక్కపాక ప్రభాకర్,తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ నీల గండి ఆంజనేయ స్వామికి బోగు బండారి

**రుద్రంగి జూన్ 30 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో మానాల అడవుల్లో వెలిసిన శ్రీ నీలగండి అభయ ఆంజనేయ స్వామివారికి మంగళవారం రోజున అడ్డ బోర్ తండా వాసులు సిరా నైవేద్యంతో బోగు బండారి సమర్పించారు.ఈ సందర్భంగా తండావాసులు సర్పంచ్ మంజుల రాజు మాట్లాడుతూ... నీల గండి అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని, భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం ఇలాగే ఆంజనేయస్వామికి బోగు బండారి సమర్పిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అడ్డపూర్ తండావాసులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామికి అగ్గిపెట్టెలో ఇమిడేంత పట్టు శాలువా

**మల్యాల జూన్ 30 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామికి మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ అగ్గిపెట్టెలో ఇమిడేంత సూక్ష్మంగా నేసిన పట్టు శాలువాను కానుకగా సమర్పించాడు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి హరిప్రసాద్ కుటుంబాన్ని ఆశీర్వదించారు.అగ్గిపెట్టెలో సులభంగా ఇమిడిపోయే ఈ శాలువా ఆయన కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది.శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులతోనే ఈ కళాఖండాన్ని రూపొందించి స్వామివారికి సమర్పించడం ఎంతో ఆనందంగా ఉందని హరిప్రసాద్ తెలిపాడు.ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గంగా బోనం,ఘటంకుండ కార్యక్రమాలు

### శ్రీపెద్దమ్మ తల్లి జాతరను వైభవంగా నిర్వహిస్తున్న ముదిరాజులు

**చిగురుమామిడి జూన్ 30(జనంసాక్షి):**
చిగురుమామిడి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి జాతరలో భాగంగా మంగళవారం రాత్రి ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు గూడా సతీష్ ఇంటి నుండి గంగ బోనాన్ని డప్పు చప్పుల్లు,పోతరాజుల విన్యాసాల మధ్య గ్రామ శివారులోని ఊర చెరువు వద్దకు తీసుకువెళ్లి చెరువు వద్ద పట్టణం వేసి,నైవేద్యం సమర్పించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముదిరాజ్ సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య ఇంటి వద్ద నుండి వివిధ రకాలతో ఉన్న పండ్ల గంపను,పొన్నం వెంకట్రాజయ్య ఇంటి వద్ద నుండి ఘటంకుండను తీసుకొని డబ్బు చప్పుల మధ్య శ్రీ పెద్దమ్మతల్లి ఆలయానికి తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జులై 1న బుధవారం పెద్దమ్మతల్లి బోనాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు.జూలై 2న అమ్మవారికి ఓడి బియ్యం కార్యక్రమంతో శ్రీపెద్దమ్మ తల్లి జాతర ముగుస్తుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్,సంఘం పెద్దమనిషి చెరుకు చిన్నసమ్మయ్య,మాజీ పెద్దమనిషి పొన్నం వెంకటరాజయ్య,కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య,పొన్నం బాలయ్య,పొగాకుల శ్రీకాంత్,జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం,ఆలయ కమిటీ సభ్యులు పొగాకుల కనకయ్య బొల్లి పరుశురాములు,చెరుకు రాజయ్య,పొన్నం సంపత్ ,పెసరి శ్రీనివాస్ ,మల్లం సతీష్ కుమార్,మల్లం కుమారస్వామి,బొల్లి రాజయ్య,పొన్నం చిన్న మల్లయ్య,ముద్రవేణి కుమారస్వామి,చెరుకు రమేష్,పొగాకుల సదానందం సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ చెస్ రేటింగ్ సాధించిన కరీంనగర్ బాల్య కిరటం 'దీక్షిత్ యాదవ్

**కరీంనగర్ కల్చరల్, జూన్ 30 ( జనం సాక్షి)**



కరీంనగర్‌కు చెందిన యువ చెస్ క్రీడాకారుడు, విశ్వనాథ్ చెస్ అకాడమీ విద్యార్థి కుర్రా దీక్షిత్ యాదవ్ సరికొత్త రికార్డు సృష్టించాడు. హైదరాబాద్‌లో ఇటీవలే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన " ఆల్ ఇండియా ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్" లో అద్భుత ప్రతిభ కనబరిచి, అంతర్జాతీయ చెస్ సమాఖ్య నుండి స్టాండర్డ్ , రాపిడ్ విభాగాలలో అఫీషియల్ అంతర్జాతీయ రేటింగ్‌లను కైవసం చేసుకున్నాడు.చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దీక్షిత్ యాదవ్‌ను అతని తండ్రి తిరుపతి కుర్రె, విశ్వనాథ్ చెస్ అకాడమీ కోచ్‌లు విశ్వనాథ్ ప్రసాద్, శివయ్య ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కోచ్‌లు మాట్లాడుతూ దీక్షిత్ కనబరిచిన పట్టుదల, వ్యూహాత్మక ఆలోచన అద్భుతమని, రాబోయే రోజుల్లో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇంతటి ఘనత సాధించినందుకు దీక్షిత్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, అకాడమీ కోచ్‌ల శిక్షణకు ధన్యవాదాలు తెలిపారు.

## ఖాజీపూర్‌లో పేకాట స్థావరంపై కొత్తపల్లి పోలీసుల దాడి.. నలుగురు అరెస్ట్

**కొత్తపల్లి, జూన్ 30, ( జనం సాక్షి)**
కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజీపూర్ గ్రామ శివారులోని ఓ భవనంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై కొత్తపల్లి పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.
పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎండి జాకీర్, అబ్దుల్ వదూద్, జాడి మహేందర్, ఎండి సద్దాం ఉన్నారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లు మరియు రూ.6,700 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

### పదవీ విరమణ పొందిన ఉషయ్యకు ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి ప్రతినిధిజూన్ 30 (జనం సాక్షి)**



మున్సిపల్ కార్యాలయంలో సుదీర్ఘకాలం పాటు విధులను నిబద్ధతతో నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగి శ్రీ ఉషయ్యను మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ... శ్రీ ఉషయ్య మున్సిపల్ శాఖ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, సేవా తత్పరత ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, ఆఇ హన్మంతా రావు, ం౩ వేణు ప్రసాద్, ఖీూ గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ రాములు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని శ్రీ ఉషయ్యను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా వీడ్కోలు పలికారు.



## అంతర్జాతీయ చెస్ రేటింగ్ సాధించిన కరీంనగర్ బాల్య కిరటం 'దీక్షిత్ యాదవ్

**కరీంనగర్ కల్చరల్, జూన్ 30 (జనంసాక్షి)**
కరీంనగర్‌కు చెందిన యువ చెస్ క్రీడాకారుడు, విశ్వనాథ్ చెస్ అకాడమీ విద్యార్థి కుర్రా దీక్షిత్ యాదవ్ సరికొత్త రికార్డు సృష్టించాడు. హైదరాబాద్‌లో ఇటీవలే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన " ఆల్ ఇండియా ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్" లో అద్భుత ప్రతిభ కనబరిచి, అంతర్జాతీయ చెస్ సమాఖ్య నుండి స్టాండర్డ్ , రాపిడ్ విభాగాలలో అఫీషియల్ అంతర్జాతీయ రేటింగ్‌లను కైవసం చేసుకున్నాడు.చిన్న వయస్సులోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దీక్షిత్ యాదవ్‌ను అతని తండ్రి తిరుపతి కుర్రె, విశ్వనాథ్ చెస్ అకాడమీ కోచ్‌లు విశ్వనాథ్ ప్రసాద్, శివయ్య ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కోచ్‌లు మాట్లాడుతూ దీక్షిత్ కనబరిచిన పట్టుదల, వ్యూహాత్మక ఆలోచన అద్భుతమని, రాబోయే రోజుల్లో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇంతటి ఘనత సాధించినందుకు దీక్షిత్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, అకాడమీ కోచ్‌ల శిక్షణకు ధన్యవాదాలు తెలిపారు.



## మున్నూరు కాపు సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

**కొత్త పెల్లి జూన్ 30 (జనం సాక్షి)**
కరీంనగర్, జూన్ 30 మున్నూరు కాపు సంఘాలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల కోసం జిల్లాల వారీగా వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కొత్తపల్లి మండలం బద్దిపల్లి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కోరారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన ప్రతినిధులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు, యువతకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులకు ఆర్థిక సహాయం అందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. మున్నూరు కాపు కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.
వినతులను ఆలకించిన రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మున్నూరు కాపు సమాజ అభ్యున్నతే తన లక్ష్యమని పేర్కొంటూ సంఘాల బలోపేతం, విద్యార్థుల వసతి గృహాల ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సందీప్ పటేల్‌తో పాటు పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## బావమరిదిపై హత్యాయత్నం కేసు నమోదు..

### కారుతో ఢీకొట్టి తీవ్రంగా గాయపరిచిన ఘటన

కొత్తపల్లి, జూన్ 30, ( జనం సాక్షి)
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నానికి సంబంధించిన కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, దుర్షేడ్ గ్రామానికి చెందిన వేదులాపురం శంకర్ భూమి పంచాయతీ విషయంలో ఎలగందుల గ్రామానికి వెళ్లి, తిరిగి తన ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఎలగందుల గ్రామానికి చెందిన శంకర్ బావమరిది కలికోట సంతోష్ కుమార్ పాత గొడవలను మనసులో పెట్టుకుని, శంకర్‌ను హత్య చేయాలనే ఉద్దేశంతో అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని తన కారుతో ఎదురుగా వచ్చి ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదంలో శంకర్ కుడి తొడ భాగంలోని ఎముక విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.
బాధితుడి భార్య 2026 జూన్ 30న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు కలికోట సంతోష్ కుమార్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ధర్నా -ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## వెల్ఫేర్ బోర్డు ద్వారానే అందించాలి-సిఐటియు

శంకరపట్నం జూన్ 30 జనం సాక్షి

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని రద్దు చేయాలని కార్మిక సంఘాలు సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శంకరపట్నం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సాయి కృష్ణకి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. వెల్ఫేర్ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం పథకాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తూ జారీ చేసిన జీవో నెం.12ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమ నిధులను ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు నష్టపోయారని ఆరోపించారు.వెల్ఫేర్ బోర్డు ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. కార్మికులకు ఉపయోగం లేని సీఎస్‌సీ హెల్త్ టెస్టులను రద్దు చేసి అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, సహజ మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.రెన్యువల్ కాని 13 లక్షల లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని, 55 ఏళ్లు దాటిన కార్మికులకు నెలకు రూ.6 వేల పెన్షన్, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహ వసతి, ఇతర సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు లేని కార్మికులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు గతంలో ఇచ్చిన హామీ మేరకు మోటార్ సైకిళ్లు అందించాలని కోరారు. అర్హులైన కార్మికులకు దరఖాస్తు చేసిన 15



రోజుల్లోగా లేబర్ కార్డులు జారీ చేయాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించి సెస్సు నిధులను పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి చక్రపాణి, జయరాములు, బొజ్జ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నం ప్రభుత్వ బాలుర వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శంకరపట్నం జూన్ 30 జనంసాక్షి**



శంకరపట్నం మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ బాలుర సాంఘిక సంక్షేమ వసతిగృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల కోసం 75 ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హాస్టల్ వెల్ఫేర్ అధికారి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వివరాలకు వసతిగృహాన్ని లేదా 9963267800ను సంప్రదించాలని సూచించారు.



# బోధన్ చక్కెర ఫ్యాక్టరీని ప్రారంభించాలని తహసీల్దార్ కు వినతి

**ఎడపల్లి, జూన్ 30 ( జనంసాక్షి ) :**

బోధన్ చక్కెర ఫ్యాక్టరీని ప్రారంభించి కార్మికులను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, పుట్టి నడిపి నాగన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ దత్తాద్రికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ షుగర్ ఫ్యాక్టరీని పూర్ణ నిర్మాణం చేయడంతో పాటు లే ఆఫ్ ప్రకటించి 11 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు ఎన్నికలో ఇచ్చిన మేము అధికారంలోకి రాగానే పూర్వ వైభవం తీసుకువస్తామని ఆ దిశగా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆసియా ఖండంలోని రెండో ఫ్యాక్టరీ అతిపెద్ద ఫ్యాక్టరీ అలనాడు ఏర్పాటుచేసిన ఫ్యాక్టరీ బోధన్ రైతులు చెరుకు పండించి తీపి పంచి అలాంటి ఫ్యాక్టరీ రైతులకు చేదు మిగిలిందన్నారు. గతంలో ఉమ్మడిగా ఉన్న ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు సీఎం ఉన్నప్పుడు ప్రైవేటు వ్యక్తులు గోకరాజు గంగరాజు వాళ్లకు 49 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలో ఐ ఫ్లవర్ బ్రిడ్జ ఏర్పాటు చేస్తామని సర్వే చేసినప్పటికీ ఇప్పటికీ ఏర్పాటు చేయలేదని, బోధన్ రైల్వే గేటు దగ్గర నవీపేట్ రైల్వే గేటు దగ్గర రైలు వచ్చినప్పుడు అనేక వాహనాలు జామ్ ఏర్పడి ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మూడు బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని వీటికి తగిన బడ్జెట్ కేటాయించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల నాయకులు కాశ రవి, సిద్ధ పోశెట్టి, శ్రీపతి మల్లేష్, మక్కన్న తదితరులు పాల్గొన్నారు.



# దాచారంలో పౌరహక్కుల దినోత్సవం

**ఇల్లంతకుంట జూన్ 30(జనంసాక్షి )**

ఇల్లంతకుంట మండలం పౌరహక్కుల దినోత్సం సందర్భంగా దాచారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వ్యవస్థ లో ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించబడ్డాయాని రాజ్యాంగం అందరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం,వంటి మౌలిక హక్కులు కల్పించిదని తెలిపారు. ఇందులో ఎస్సి ,ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుల పసుల బాలరాజు, గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు,ఆర్ఐ సంతోష్, హెడ్ కానిస్టేబుల్ ఎండీ పసియోద్దీన్, రాజేందర్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి ఇబ్రహీంపూర్ శివారులో పొలం బాట

**ఎడపల్లి, జూన్ 30 ( జనంసాక్షి ) :**

ఎడపల్లి మండలం ఇబ్రహీంపూర్ శివారులో మంగళవారం ట్రాన్స్ కో ఎడపల్లి మండల ఏఈ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం బాటను నిర్వహించారు. ఈమేరకు రైతులకు విద్యుత్ విషయాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తుల విషయంలో రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం నిర్వహించాలన్నారు. లూస్ లైన్ విషయంలో సైతం అధికారులకు సమాచారం అందించాలని కానీ రైతులే స్వయంగా పనులు చేయవద్దన్నారు. మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని, ప్రమాదాలు నివారణకే పొలం బాటను నిర్వహించడం జరుగుతుందని ఏఈ కిషోర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ కిషోర్ రెడ్డి, ఎస్ఎల్ఐ బి శంకర్, సాయిబాబా, పవన్, గోవింద్, గణేష్, రైతులు చిట్టెపు హన్మాండ్లు పటేల్ తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగ విరమణ సన్మానం

**ముస్తాబాద్ జూన్ 30 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి శాఖలో 38 సంవత్సరాలు సేవలు చేస్తూ ఎడబోయిన కిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అధికారులతో, రాజకీయ నాయకులతో, ప్రజలతో మంచి గుర్తింపు తెచ్చుకొని ప్రజల మెప్పు పొంది విశ్రాంతి తీసుకుంటూ తనతో పని చేసినటువంటి తోటి మిత్రులను విడిచి వెళ్లడం చాలా బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంబి జిల్లా స్థాయి అధికారులు, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పులి అశోక్ రెడ్డి సేవలు అభినందనీయం డీఈఓ ప్రశాంత్ రెడ్డి.

**వీణవంక జూన్ 30 (జనం సాక్షి)**

వీణవంక ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం పదవీ విరమణ పొందిన పులి అశోక్ రెడ్డి సేవలు అభినందనీయమని డీఈఓ ఎన్.ప్రశాంత్ రెడ్డి అన్నారు.వీణవంక మండల కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మంగళవారం రోజున పదవీ విరమణ పొందగా ముఖ్య అతిథిగా డీఈఓ ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండలంలోని ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాళలు వేసి, శాలువాలు కప్పి,మేమేంటోళ్లు అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నత మైనదని,పులి అశోక్ రెడ్డి జీవితం విద్యార్థులను ఉన్నత శిఖరాలను తీర్చడానికి అంకితం చేశారని అన్నారు.ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందిన అనంతరం సమాజ సేవలో ముందుడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి, సర్పంచ్ సరోజన-రాజేంద్ర ప్రసాద్, ఉపసర్పంచ్ మహేశ్,ఇంచార్జ్ ఎంపీడీఓ శ్రీధర్,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు స్నేహితులు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా నియామకమైన ప్రిన్సిపాల్ కు గ్రామస్తుల సన్మానం

**ఇల్లంతకుంట జూన్ 30(జనంసాక్షి )**

మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలోని మోడల్ స్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గూడెల్లి ఆంజనేయులు ఇటీవల అదే కళాశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతల స్వీకరించడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామస్తులు మాజీ సర్పంచ్ బిల్లవేని పరుశురాం, బత్తిని స్వామి, చేర్ల శ్రీనివాస్, ఉత్కం పరుశురాం, పెంకాసుల రమేష్, బత్తిని మహేందర్, దొంతి సుధాకర్, కత్తి బాలయ్య తదితరులు ఘనంగా సాలువతో సన్మానించడం జరిగింది.



# రైతు భరోసా పేరుతో రైతులను నిరాశపరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: భూషణ్ రెడ్డి

## మాయమాటలతో కాలయాపన కాదు.. రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా జమ చేయాలి



**సిరికొండ జూన్ 30 (జనంసాక్షి):**
రైతు భరోసా పథకం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మనోభావాలతో ఆడుకుంటోందని బీఆర్ఎస్ నాయకుడు భూషణ్ రెడ్డి విమర్శించారు. తేదీలు మారుతున్నా, సభా వేదికలు మారుతున్నా ప్రభుత్వం తీరు మాత్రం మారడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.విడతల వారీగా రైతు భరోసా నిధులు జమ చేస్తామని మంత్రులు చేస్తున్న ప్రకటనలు రైతుల్లో నమ్మకాన్ని కోల్పోయేలా మారాయని ఆయన పేర్కొన్నారు. గత రబీ సీజన్‌లో కూడా ఇదే విధంగా "ఇగ వచ్చే, ఆగ వచ్చే ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయి" అంటూ హామీలు ఇచ్చారని, కానీ చివరకు రైతుల ఖాతాల్లో నిధులు పూర్తిస్థాయిలో జమ కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో చేసిన ప్రకటనలు మాత్రమే మిగిలాయని, రైతుల ఖాతాల్లో మాత్రం ఆశించిన స్థాయిలో డబ్బులు చేరలేదని తెలిపారు. ఆ తర్వాత వాటిపై స్పందించే మంత్రులే లేకపోవడం రైతుల్లో మరింత అసంతృప్తిని పెంచిందని పేర్కొన్నారు. నేడు మళ్లీ అదే తరహాలో విడతల వారీగా రైతు భరోసా అందిస్తామని చెబుతున్నా, గత అనుభవాల నేపథ్యంలో ఈ ప్రకటనలు రైతులకు నమ్మశక్యంగా అనిపించడం లేదని భూషణ్ రెడ్డి వాపోయారు.

గత రబీ సీజన్‌లో రైతు భరోసా నిధులను రెండు విడతలుగా కేవలం రెండు ఎకరాల పరిమితికి మాత్రమే ఇచ్చారని, అదే విధంగా ఇప్పుడు కూడా అమలు చేస్తారేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయిలో అన్ని ఎకరాలకు నిధులు అందకపోవడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని వారు తెలిపారు. ప్రభుత్వం స్పష్టమైన విధానం లేకుండా విడతల వారీగా, పరిమితులతో నిధులు విడుదల చేయడం వల్ల అర్హులైన చాలా మంది రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి పరిమితులు లేకుండా అన్ని రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని రైతులు కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నది ఇది ఆరోసారి అయినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్కసారి కూడా అర్హులైన రైతులందరి ఖాతాల్లో పూర్తి స్థాయిలో నిధులు జమ కాలేదని భూషణ్ రెడ్డి విమర్శించారు. ప్రతి విడతలో కొంతమందికే నిధులు అందిస్తూ మిగిలిన రైతులను నిరాశకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రతి సారి "అర్హులను గుర్తించి రైతు భరోసా అందిస్తాం" అని ప్రకటిస్తున్న ప్రభుత్వం, ఇప్పటికీ అర్హులైన రైతులందరికీ నిధులు జమ చేయడంలో విఫలమైందని ఆరోపించారు.సర్వేలు, ధ్రువీకరణలు, అర్హతల పరిశీలన పేరుతో కాలయాపన చేస్తూ రైతులను నిరీక్షణలో ఉంచుతోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అనేక హామీలు ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మరింత మేలు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం సాటిలైట్ సర్వేలు, పంటల లెక్కలు, అర్హతల పరిశీలన పేర్లతో రైతులను మభ్యపెడుతూ కాలం గడుపుతోందని ఆరోపించారు.కొన్ని సార్లు బోనస్ పేరుతో రైతులను మభ్యపెట్టారని భూషణ్ రెడ్డి విమర్శించారు. బోనస్ ఇస్తామని గొప్పలు చెప్పి, కల్లబొల్లి కబుర్లతో కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. బోనస్ చెల్లింపుల విషయంలో కూడా స్పష్టత లేకుండా ప్రకటనలు చేస్తూ రైతులను అయోమయంలోకి నెట్టారని అన్నారు. రైతులకు వాస్తవ ప్రయోజనం కల్పించే చర్యలు తీసుకోవడం కంటే హామీలు, ప్రచారాలకే ప్రభుత్వం పరిమితమైందని విమర్శించారు.ప్రస్తుతం ఖరీఫ్ సాగు పనులు జోరుగా కొనసాగుతున్న సమయంలో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు భారీగా ఖర్చు చేస్తున్నారని, ఈ సమయంలో రైతు భరోసా నిధులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యమని చెప్పే ప్రభుత్వం మాటలకు మాత్రమే పరిమితమవుతోందని, అర్హులైన ప్రతి రైతుకు ఎలాంటి వివక్ష లేకుండా రైతు భరోసా నిధులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు ఆశీర్వాదం సభల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, అదే స్థాయిలో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడంలో మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదని భూషణ్ రెడ్డి ఆరోపించారు. సభలు, ప్రచార కార్యక్రమాలకు ఖర్చులు పెట్టడమే తప్ప నిజమైన రైతు ఆనందంగా లేడని అన్నారు. రైతు భరోసా అందని వేలాది మంది రైతులు ఇప్పటికీ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులకు ఒకేసారి రైతు బంధు నిధులు అందించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిజమైన రైతు ముఖ్యమంత్రి అని కొనియాడారు. రైతులు అంటే గౌరవం ఉన్న నాయకుడని, రైతులకు ఏ రోజూ ఇబ్బందులు కలగనీయలేదని అన్నారు. ఒక ఫోన్ చేస్తే రైతుల ఇంటి వద్దకే యూరియా బస్తాలు చేరుకునే విధంగా వ్యవస్థను రూపొందించారని గుర్తు చేశారు.
నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని కష్టాలే మిగిలాయని, రైతు భరోసా పథకం రాజకీయ ప్రచారానికే పరిమితమవుతోందని విమర్శించారు. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే రైతు భరోసాతో పాటు బోనస్‌ను కూడా అర్హులైన రైతులందరికీ వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరారు.
రైతుల పట్ల జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భూషణ్ రెడ్డి పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి డబ్బులను పెంచాలి

### చెక్కుల పంపిణీ లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 30: జనం సాక్షి**
రాష్ట్ర ప్రభుత్వం తులం బంగారం ఇవ్వకున్నా.. కనీసం కల్యాణ లక్ష్మి నగదునైనా పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. జిల్లాకేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలాగో నెరవేర్చడం లేదని అన్నారు. కనీసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నిధులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధానంగా దళారులను ఆశ్రయించకుండా నేరుగా అధికారులను సంప్రదించాలన్నారు. మొత్తం రూ.1.71 కోట్ల విలువ గల 171 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బిజెపి కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మఠం పవన్, బంటు ప్రీతి ప్రవీణ్, బెల్లాల్ శశాంక్, తదితరులు పాల్గొన్నారు.






## లబ్ధిదారుని కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**పిట్లం జూన్ 30 (జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధ్యత కుటుంబానికి అందజేసినట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు అని అతనికి మంగళవారం రోజున భాధ్యుడుకి 50వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక పేదల అభివృద్ధి చెందెందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్, స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ మనోజ్, పిఎసిఎస్ చైర్మన్ శపథం రెడ్డి, మండల అధ్యక్షులు రవి, స్థానిక ఉపసర్పంచ్ అవేజ్ , పలు గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, అడ్వకేట్ రామ్ రెడ్డి, ఇమ్రోజ్, అశోక్, మోయిన్, నవీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కాంతి గంగారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి..

**ఆర్మూర్,జూన్ 30(జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణానికి చెందిన కాంతి హై స్కూల్ కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డిని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు.ప్రమాదవశాత్తు కాలు విరిగి హైదరాబాదులోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో సర్జరీ చేయించుకొని చికిత్స పొందుతున్న వారిని బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయన వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కల్వర్ట్ నిర్మాణానికి రూ.12 లక్షల నిధులు మంజూరు

ఆర్మూర్,జూన్ 30(జనంసాక్షి):
ఆర్మూర్ మండలంలోని దేగాం గ్రామ పంచాయతీలో కల్వర్టుకు సంబంధించిన పనులకు ఎంపీడీవో,ఆర్ అండ్ బి అధికారుల చొరవతో రూ.12 లక్షల నిధులు మంజూరైనట్లు గ్రామ సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి తెలిపారు.గ్రామపంచాయతీ తీర్మానంతో బస్టాండ్ కూడలి వద్ద కల్వర్ట్ కూడుకపోవడం వలన వర్షాకాలంలో వర్షపు నీరు చేరి ఇళ్లలోకి,రైస్ మిల్ లోకి,రోడ్డు మీదకు చెరువులా ప్రవహించి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.రూ.12 లక్షలు నిధులు మంజూరు కావడంలో ప్రత్యేక కృషి చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి,ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి డాక్టర్ ఉమాకాంత్

**పెద్ద కొడప్గల్ జూన్ 30 (జనంసాక్షి):**
వర్షాకాలం నేపథ్యంలో మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పెద్ద కొడప్గల్ ఆసుపత్రి వైద్యుడు ఉమాకాంత్ తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమ తెరలను వాడాలని, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అనారోగ్య బారిన పడినవారు ఆసుపత్రికి రావాలని సూచించారు. ఆసుపత్రి పరిధిలో డయేరియా కేసులు లేవని తెలిపారు. అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## మధ్యాహ్నం భోజనం పథకం యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి (జనంసాక్షి) జూన్ 30:**
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎల్లారెడ్డి,నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డిఓ కు వారి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలని 2023-24 సంబంధించిన అల్పాహారం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి.

పై విషయానుసారం తమరికి తెలియజేయునది ఏమనగా సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం రద్దు చేయాలని, అలాగే 2023, 2024 సంవత్సరాలకు సంబంధించిన 9 నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి, ఇప్పుడు ప్రారంభించే అల్పాహార పథకాన్ని వంట కార్మికులతోనే నిర్వహించాలని, అల్పాహారానికి సంబంధించి విధివిధానాలు ప్రకటించాలని, గ్యాస్ సహా వంట పథకానికి సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని తమరిని కోరుతున్నాము.

డిమాండ్స్:
ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు అందించే అల్పాహారం మధ్యాహ్న భోజన కార్మికులకే అప్పగించాలి. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వంట కార్మికులకు రూ. 10వేలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేసి కోడి గుడ్లను, గ్యాస్, నిత్యా వసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయాలనీ వంట కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గతంలో అల్పాహారం చేసిన బిల్లులు, పారితోషిక బకాయిలను వెంటనే చెల్లించాలని వంట కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయాలి. వంట కార్మికులను రాజకీయ మరే ఇతర కారణాలతో తొలగించరాదు. ప్రతి విద్యార్థికి మెస్ చార్జీ రూ. 25/-లు చెల్లించాలి.కావున పై న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సుజాత హేమలత అంబవ్వ ఉషన్ బి లావణ్య, భాష సాయిలు వెంకట్, బసవయ్య, సుగుణమ్మ, సంతోష తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జాతీయ అధ్యక్షుడికి సన్మానించిన ఎమ్మెల్యే.

**ఆర్మూర్,జూన్ 30(జనంసాక్షి):**
తెలంగాణ పర్యటనకు విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలపై మాట్లాడారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో జాతీయ అధ్యక్షుడిని సన్మానించారు.

## 34 సంవత్సరాల సేవ అనంతరం ఘనంగా పదవీ విరమణ

### మొయినుద్దీన్‌కి ఘన సన్మానం

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యావనందిలో ఆఫీస్ సబార్డినేట్ మొయినుద్దీన్ గారి వీడ్కోలు సభ ఉత్సాహంగా నిర్వహణ**

**సిరికొండ జూన్ 30 (జనం సాక్షి):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యావనందిలో ఆఫీస్ సబార్డినేట్‌గా 34 సంవత్సరాల పాటు సేవలందించి అందరి మన్ననలు పొందిన మొయినుద్దీన్ గారి పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం భావోద్వేగ వాతావరణంతో నిండిపోయింది.

ఈ సందర్భంగా మొయినుద్దీన్ గారికి ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు కలిసి ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. ఆయన సేవా కాలంలో చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావాన్ని వక్తలు ప్రత్యేకంగా కొనియాడారు.



ఈ కార్యక్రమంలో గజిటెడ్ మాస్టర్ పొన్నాల తిరుపతి, గ్రామ సర్పంచ్ మామిడికింది దీపా నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి రాధా, గడ్కోల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శ్రీకాంత్, ఇన్చార్జి హెడ్‌మాస్టర్ శ్రీమతి పాల సుజాత, వి.డి.సి సభ్యులు గంగాధర్, కాంప్లెక్స్ సెక్రటరీ మాలవత్ రవీందర్, బాలయ్యతో పాటు ఉపాధ్యాయులు దయాసింగ్, గోపి, రాజ్పాల్, శారద, సిద్దు తదితరులు పాల్గొన్నారు.మొయినుద్దీన్ గారి దీర్ఘకాల సేవలను గుర్తుచేసుకుంటూ సహచర ఉపాధ్యాయులు భావోద్వేగానికి లోనయ్యారు. చివరగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్ జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.

## 'రహవీర్' - పీఎం రహత్ పథకాలపై అడిషనల్ కలెక్టర్ సమీక్ష

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 30 (జనంసాక్షి)**
రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'రహవీర్ ' 'పీఎం రహత్ పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వి. విక్టర్ పథకాల అమలు తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రమాదం జరిగిన తొలి గంట లోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చి ప్రాణాలను కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం తరఫున రూ. 25,000 నగదు బహుమతి అందజేస్తుందని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ. 1.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే పీఎం రహత్ పథకం అమలులో ఉందని పేర్కొన్నారు. పీఎం రహత్ పథకం ముఖ్య ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స.ప్రమాదం జరిగిన తేదీ నుంచి 7 రోజుల వరకు ఉచిత వైద్యం.గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు వైద్య ఖర్చుల భారం ప్రభుత్వం భరిస్తుందన్నారు. జాతీయ రహదారులు మాత్రమే కాకుండా, ఏ రహదారిపై జరిగిన ప్రమాదానికైనా ఈ పథకం వర్తిస్తుందని



తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రతి బాధితుడు.రహవీర్ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రమాద బాధితుడికి వెంటనే సహాయం చేసిన వారికి ప్రోత్సాహకంగా రూ. 25,000 బహుమతి, పోలీసులు లేదా కోర్టుల ఇబ్బందుల భయం అవసరం లేదని తెలిపారు.సహాయం చేసిన వారి హక్కులకు చట్టపరమైన రక్షణ ఉంటుందని తెలిపారు. ఒక వ్యక్తి సంవత్సరానికి గరిష్టంగా ఐదు సార్లు బహుమతి పొందే అవకాశం ఉందని వివరించారు. ప్రమాద బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి చేర్చిన సహాయకుడు. అప్రిసియేషన్ కమిటీ సమావేశంఈ సందర్భంగా నిర్వహించిన అప్రిసియేషన్ కమిటీ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ వి. విక్టర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్, జిల్లా రవాణా అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టాస్క్ ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత శిక్షణ,ప్లేస్‌మెంట్ కార్యక్రమం

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్**

**పెద్దపల్లి,జూన్ 30(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ప్రాంతీయ కేంద్రం, పెద్దపల్లి ఆధ్వర్యంలో యువత ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో 3 నెలల ఉచిత శిక్షణ ,ప్లేస్‌మెంట్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిగ్రీ, బి.టెక్, డిప్లొమా పూర్తి చేసిన, చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనవచ్చని, శిక్షణలో భాగంగా ఎంఎస్ ఎక్సెల్, అడ్వాన్స్డ్ ఎక్సెల్, పవర్ బిఐ, బిజినెస్, పిఏ టూల్స్ ,సాఫ్ట్ స్కిల్స్ వంటి అంశాలలో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా శిక్షణ అందించబడుతుందని,శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికేట్‌తో పాటు ఉద్యోగం అందించబడుతుందని, మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు జూలై 11వ తేదీ లోపు పెద్దపల్లిలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రం కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ శిక్షణ ఉచితంగా అందించబడుతుందని, కేవలం ఒక్కసారి మాత్రమే రూ. 600 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఇతర ఎలాంటి ఫీజులు లేవని, మరిన్ని వివరాలకు 9059506807 నంబర్‌ను సంప్రదించవచ్చు అని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ పోస్టుకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ

**- మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. హిమబిందు సింగ్**

**రామగుండం,జూన్ 30(జనంసాక్షి) :**
రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ ప్రోగ్రాంలో ఖాళీగా ఉన్న ఒక (01)మెడికల్ ఆఫీసర్ పోస్టును కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. హిమబిందు సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండాలని, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లేదా నేషనల్ మెడికల్ కమిషన్‌లో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని, జూలై, 1వ తేది ఉదయం 11:00 గంటలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం, నందు అభ్యర్థులు తమ విద్యార్హతలు, రిజిస్ట్రేషన్ ధృవీకరణ పత్రం, ఇతర సంబంధిత అన్ని ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, పూర్తి వివరాల కోసం రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సంప్రదించాలని మెడికల్ సూపరింటెండెంట్ ఆ పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్‌పల్లి అధ్యక్షుడిగా తెడ్డు రమేష్

**కమ్మర్పల్లి జూన్ 30(జనంసాక్షి)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్‌పల్లి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తాజా మాజీ అధ్యక్షుడు లుక్కా గంగాధర్ తెలిపారు.మంగళవారం రోజున కమ్మర్ పల్లి లయన్స్ క్లబ్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అందరూ కలిసి క్లబ్ నూతన అధ్యక్షుడిగా తెడ్డు రమేష్,ప్రధాన కార్యదర్శిగా ఎండి హైమద్, కోశాధికారిగా సుంకరి విజయ్ కుమార్




ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి,సమాజ అభివృద్ధికి లయన్స్ క్లబ్ ద్వారా విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. పలువురు సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తాజా మాజీ ప్రధాన కార్యదర్శి రేవతి గంగాధర్,లయన్స్ సభ్యులు చింత ప్రదీప్,సూరంగి చంద్రశేఖర్,పడిగేలా ప్రవీణ్,లింగారెడ్డి,రవీందర్ సర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపణలు అవాస్తవం..

**- బాధితులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వమే..**

**- ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో వ్యవహరించింది..**

**- కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి..**




**గోదావరిఖని, జనంసాక్షి:**
సిగాచి పరిశ్రమ ప్రమాదంపై బీఆర్ఎస్ నేత హరీష్‌రావు చేస్తున్న విమర్శలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్రంగా ఖండించారు.గోదావరిఖనిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సిగాచి ఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకుందని, బాధితులకు అండగా నిలిచిందని ఆయన స్పష్టం చేశారు.సిగాచి ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర మంత్రులతో కలిసి సంఘటన స్థలాన్ని, ఆసుపత్రిని సందర్శించి బాధితులను పరామర్శించారని మంత్రి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించడంతో పాటు, మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టామని చెప్పారు.కంపెనీ యాజమాన్యాన్ని పిలిపించి బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చిందన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా నిబంధనలను పాటించకపోవడంపై యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, కంపెనీ ఎండీని కూడా అరెస్ట్ చేసినట్టు గుర్తుచేశారు. హైకోర్టులో కూడా ప్రభుత్వం యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలిపిందన్నారు.సిగాచి ఘటనలో ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో వ్యవహరించిందని, చట్ట ప్రకారం అవసరమైన అన్ని చర్యలు తీసుకుందని మంత్రి పేర్కొన్నారు.పరిశ్రమల భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన కొండగట్టు బస్సు ప్రమాదం, ఇంటర్మీడియట్ బోర్డు ఘటనలను ప్రస్తావించిన మంత్రి, అప్పట్లో ఆ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై హరీష్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం సిగాచి ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ప్రజల ప్రాణాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడదని, బాధితులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పి.మల్లికార్జున్, దుబాసి మల్లేష్, గుమ్మడి కుమారస్వామి, లక్ష్మీపతిగౌడ్, శ్యాంసుందరచారి, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర నీటి సరఫరా చేసిన జీఎంకు కృతజ్ఞతలు..

**- హెచ్ఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు ఆరెల్లి పోచం..**

**గోదావరిఖని, జనంసాక్షి:**



ఎండాకాలంలో ఒక్క రోజు కూడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుని కార్మికులు, వారి కుటుంబాలకు ఇబ్బందులు కలగకుండా చూసిన సింగరేణి ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌కు ఆర్‌జీ-1 హెచ్ఎంఎస్ బ్రాంచ్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఆరేల్లి పోషం మాట్లాడుతూ ఎండాకాలంలో నిరంతర నీటి సరఫరా కల్పించడం వల్ల వేలాది కార్మిక కుటుంబాలు ఎంతో ఉపశమనం పొందాయని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమని తెలిపారు.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న గ్రావిటీ వాటర్ ఫిల్టర్ ప్లాంటును వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని ఆర్‌జీ-1 చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గాలి కిరణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ దెబ్బెట సతీష్, కోశాధికారి దుర్గం శ్రీనివాస్ యాజమాన్యాన్ని కోరారు.



# అధిక ఫీజులు తీసుకుంటున్న..

**- ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి..**

**- పర్మిషన్ లేకుండా స్కూళ్లల్లో బుక్కులు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి..**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్..**

గోదావరిఖని, జనంసాక్షి:
గోదావరిఖని కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు.మంగళవారం నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లెల్ల ప్రశాంత్ హాజరై మాట్లాడుతూ గోదావరిఖనిలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యా హక్కు చట్టం ప్రమాణాలు పాటించకుండా ఇష్ట అనుసారం అధిక ఫీజులు తీసుకోవడం జరుగుతుంది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పలు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు.పర్మిషన్ లేని బుక్ స్టాల్‌లో బుక్కులు అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఒక్కో క్లాస్ కు ఒక్కో రేటు మరి ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ఒక బుక్ స్టాల్ లో పేరు చెప్పి అదే బుక్ స్టాల్‌లోనే బుక్స్ కొనుక్కోవాలని చెప్పడం జరుగుతుందని, కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు బుక్కుల పేరిట ఆర్థిక దోపిడీ చేస్తున్నారన్నారు.ఐఐటి, ఒలంపియాడ్, బుక్కుల పేరు చెప్పి వేలకు వేలు తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారన్నారు.అలాగే డ్రెస్సు, టై, బెల్ట్ ఆఖరుకు స్టిక్కర్ల పేరు మీద విద్యను వ్యాపారం చేస్తున్నారని అన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు కావస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు ఏ ఒక్క బుక్ స్టాల్‌పై కానీ,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై పై తనిఖీలు చేసిన దాఖలాలు కనబడుటం లేవన్నారు.బుక్‌స్టాల్స్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బందల రాజకుమార్,హరీష్,రాజేష్,రాజుతదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జిల్లా కలెక్టర్ గరియ అగ్రవాల్**



ఎల్లారెడ్డిపేట, జూన్ 30, (జనంసాక్షి) :
విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పాఠశాల పూర్వ విద్యార్థి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నూతన గదులను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ప్రారంభించారు. జాతీయస్థాయి ఆట పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందించి అభినందించారు. అలాగే ఉద్యోగ విరమణ పొందుతున్న డిఈఓ జగన్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయుడిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ విద్యాలయంలో అదనపు తరగతి గదులు పూర్తి చేయించామని తెలిపారు. ఈ విద్యాలయంలో బోధన, వసతులపై నమ్మకంతో తల్లిదండ్రులు పిల్లలను అడ్మిషన్ చేస్తున్నారని వివరించారు. 400 కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఇక్కడ విద్యాను అభిస్తున్నారని తెలిపారు. పదో తరగతిలో ఈ పాఠశాల నుంచి చాల మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని వెల్లడించారు. ప్రతి విద్యార్థి తమ నేపథ్యం ఏదైనా తాము ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే తాము అనుకున్న లక్ష్యం చేరుకుంటారని పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు, స్వయం ఉపాధి, ఇతర రంగాల్లో స్థిరపడిన తర్వాత విద్యార్థులు సమాజాకి సేవ చేయాలని సూచించారు. విద్యార్థి దశలో మొక్కలు నాటాలని, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని, నీటి వృథాను అరికట్టాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరియ అగ్రవాల్ ఆకాంక్షించారు.

**పాఠశాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా....**

పాఠశాల పూర్వ విద్యార్థి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ పాఠశాల ఎంతో మందికి ధైర్యం ఇచ్చిందని, ఈ బడిలో సీటు రావడం చాల కష్టంగా ఉండేదని గుర్తు చేశారు. తల్లిదండ్రులకు కూడా నమ్మకం ఉందని తెలిపారు. అపుడు తమకు ఎంతో మంది ఉపాధ్యాయుల మార్గదర్శనం, సూచనలతో ఇప్పుడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డామని పేర్కొన్నారు. వివిధ దేశాలు, ఉన్నత స్థానాల్లో సిర్థపడ్డారని వివరించారు. అందరూ సమానమేనని, ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదవి, ఇప్పుడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖను తన వద్దు పెట్టుకొని దేశంలో మోడల్‌గా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికత ప్రకారం ముందుకు వెళ్లుతున్నారని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్పోర్ట్స్ యూనివర్సిటి, స్కిల యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. బొప్పాపూర్ స్కూల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధికి రూ. లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. పాఠశాల అభివృద్ధిపై పూర్వ విద్యార్థిగా సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహశీల్దార్ సుజాత, ఎంపిడివో సత్తయ్య, సర్పంచ్ గీతాంజలి పాల్గొన్నారు.